

సిరుల శ్రీలక్ష్మి.. మహిలో మాలక్ష్మి

జగన్మాత దర్శనానికి పోటెత్తిన భక్తజనం

ఆరు రోజుల్లో 4.30 లక్షల మందికి పైగా భక్తుల రాక



విజయవాడ దుర్గగుడిలో శరన్నవరాత్రి వేడుకల్లో ఆరో రోజు మంగళవారం మహాలక్ష్మీదేవిగా దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చింది. మంగళప్రదమైన మహాలక్ష్మీదేవిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. వేకువన 4 గంటల నుంచి క్యూలైన్లలో బారులు తీరి అమ్మను దర్శించుకున్నారు. రాత్రి 11 గంటల వరకూ దుర్గమ్మ దర్శనానికి భక్తులను అనుమతించారు. మహాలక్ష్మిని దర్శిస్తే భక్తులకు ఐశ్వర్యప్రాప్తి, విజయం లభిస్తాయనేది నమ్మకం. ఉదయం నుంచి రాత్రి వరకు లక్ష మందికి పైగా భక్తులు జగన్మాతను దర్శించుకున్నారు. ఉత్సవాల ఆరు రోజుల్లో 4.30 లక్షల మందికి పైగా భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నట్లు అంచనా. మంగళవారం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నుంచి పట్టువస్త్రాలు, సారె తెచ్చి అందజేశారు. డీజీపీ ద్వారకా తిరుమలరావు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అమ్మను దర్శించుకున్నారు. బుధవారం మూలానక్షత్రం సందర్భంగా సరస్వతీదేవి రూపంలోని దుర్గమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలను సమర్పించనున్నారు. ✪ మంగళవారం అర్ధరాత్రి దాటాక సరస్వతీదేవి రూపంలో అమ్మవారి అలంకారం పూర్తవగానే భక్తులను దర్శనానికి అనుమతించారు. రాత్రి నుంచే వేల మంది భక్తులు తరలివచ్చి వినాయక ఆలయం వద్ద ఉన్న బ్యారక్‌లలో వేచి ఉన్నారు. వారిని అర్ధరాత్రి 12 గంటలు దాటాక క్యూలైన్లలోకి వదిలారు.


నమోస్తుతే జననీ..

నమస్తేస్తు మహాలక్ష్మి..

భళారే.. శక్తిరూపిణి

భక్తితో కుంకుమార్చన..

వందే.. ఆదిపరాశక్తి



నగరోత్సవం

భక్తజన సేవలో...

అమ్మ వారి దర్శనానికి తరలివస్తున్న లక్షల మంది భక్తుల కోసం నిత్యం ఉచిత అన్నదానం, ప్రసాదాలు, పాలు, నీళ్ల సహా భారీగా మౌలికవసతులను ఏర్పాటు చేశారు. రోజూ 20 వేల మందికి పైగా అన్నప్రసాదం అందిస్తున్నారు. గత ఆరు రోజుల్లో లక్ష మంది వరకూ భక్తులు అన్నదానం స్వీకరించారు. ఉచిత ప్రసాదాన్ని నిత్యం 12 వేల మందికిపైగా అందిస్తున్నారు. ఇప్పటి వరకు 72వేల మందికి పంపిణీ చేశారు. ఆరు రోజుల్లో 12 లక్షల మంచినీటి ప్యాకెట్లు, ఆరున్నర లక్షల అర లీటరు వాటర్ బాటిళ్లు అందజేశారు.

– ఈనాడు, డిజిటల్ – అమరావతి, న్యూస్‌టుడే – ఇంద్రకీలాద్రి, చిట్టినగర్, భవానీపురం, కృష్ణలంక



అమ్మకు నివేదన

నృత్య నీరాజనం...





నేడు సరస్వతీదేవిగా..

దసరా ఉత్సవాల్లో కీలకమైన మూలానక్షత్రం సందర్భంగా దుర్గమ్మ సరస్వతీదేవి రూపంలో బుధవారం దర్శనమివ్వనుంది. మూలానక్షత్రం అమ్మవారి జన్మ నక్షత్రం. మహాకాళి, మహాలక్ష్మీ, మహాసరస్వతి శక్తి స్వరూపాలతో దుష్టసంహారం చేసిన తర్వాత దుర్గాదేవిని శరన్నవరాత్రి ఉత్సవాలలో మూలానక్షత్రం రోజున వాగ్దేవతా మూర్తి అయిన సరస్వతీ రూపంలో అలంకరిస్తారు. సరస్వతీదేవిని దర్శించుకోవడం ద్వారా విద్యార్థులు వాగ్దేవి అనుగ్రహం పొంది సర్వ విద్యలలో విజయం సాధిస్తారని నమ్మకం. మూలానక్షత్రం నుంచి విజయదశమి వరకు విశేష పుణ్య దినాలుగా భావించి దుర్గమ్మను ఆరాధిస్తారు. భక్తజనుల అజ్ఞానాన్ని పారదోలి జ్ఞానజ్యోతిని వెలిగించే జ్ఞాన ప్రదాయిని సరస్వతీదేవి. సరస్వతీ దేవి దర్శనం... అఖిల విద్యాభ్యుదయ ప్రదాయకం.



వెండి వీణతో విద్యాధరిగా కొలువుదీరిన జగన్మాత కనకదుర్గమ్మ (పాతచిత్రం)



చదువుల తల్లికి అలంకరించనున్న వీణ

పారదర్శకంగా.. దరఖాస్తుల స్వీకరణ



- ఉమ్మడి జిల్లాలో 4,420 దరఖాస్తులు
- ఎక్సైజ్ డీసీ శ్రీనివాసరావు వెల్లడి...

ఈనాడు, అమరావతి

ఉమ్మడి జిల్లాలో మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ పారదర్శకంగా జరుగుతోందనీ, ఎవరైనా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు వెల్లడించారు. మంగళవారం సాయంత్రానికి ఉమ్మడి జిల్లాలో 236 మద్యం దుకాణాలకు.. 4,420 దరఖాస్తులు అందాయనీ, ఇంకా కొన్ని పరిశీలనలో ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంత దుకాణాలకు తక్కువ దరఖాస్తులు వచ్చాయని, వ్యాపారులు సిండికేట్ అయినట్లు, బెదిరింపులు తమ దృష్టికి రాలేదని స్పష్టం చేశారు. మద్యం దుకాణాలకు ఎన్టీఆర్ జిల్లాలో లాటరీ కేంద్రాన్ని ఇబ్రహీంపట్నం మార్చినట్లు వెల్లడించారు. విజయవాడలో తన కార్యాలయంలో 'ఈనాడు-ఈటీవీ'తో ఆయన మాట్లాడారు.

ఉమ్మడి జిల్లాలో 236 దుకాణాలకు నోటిఫికేషన్ ఇచ్చాం. ఎన్టీఆర్ జిల్లాలో 113 దుకాణాలకు మంగళవారం సాయంత్రానికి 3,173 దరఖాస్తులు అందాయి. మరికొన్ని పరిశీలనలో ఉన్నాయి. కృష్ణా జిల్లాలో 123 దుకాణాలకు 1,247 దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం వరకు గడువు ఉంది. చివరి రోజు భారీగా పడే వీలుంది. 2017-19 ఆబ్కారీ సంవత్సరానికి ఉమ్మడి జిల్లాలో 6 వేలకు పైగా దరఖాస్తులు అందాయి. ప్రస్తుతం దరఖాస్తులు తగ్గాయి. దీనికి కారణం దరఖాస్తు రుసుమూ కావచ్చు. గతంలో రూ. 50 వేలు మాత్రమే ఉండేది. ప్రస్తుతం రూ.2 లక్షలు (నాన్ రిఫండబుల్) ప్రభుత్వం నిర్ణయించింది. వ్యాపారులు సిండికేట్ అవుతున్నారనే వార్తలు మాదృష్టికి వచ్చాయి. కానీ అందిన దరఖాస్తులు ఆవిషయాన్ని రూఢీ చేయట్లేదు. గ్రామీణంలో దుకాణాలకు తక్కువ వచ్చాయి.

ఇబ్రహీంపట్నానికి మార్పు...

ఈనెల 14న మద్యం దుకాణాలకు వచ్చిన దరఖాస్తులను లాటరీ ద్వారా ఎంపిక చేస్తాం. ఎన్టీఆర్ జిల్లాలో మొదట నోటిఫికేషన్‌లో తుమ్మలపల్లి కళాక్షేత్రంగా ప్రకటించాం. దసరా ఉత్సవాల నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉన్నందున పోలీసుల సూచనతో ఇబ్రహీంపట్నం మార్చాం. అక్కడ స్వర్ణ కన్వెన్షన్‌లో కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీలు నిర్వహిస్తాం. ఈనెల 11 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించి ఆ తర్వాత పరిశీలించి జాబితా రూపొందిస్తాం. 14న ఉదయం లాటరీలు నిర్వహిస్తాం. దరఖాస్తుదారు లేదా తన తరఫున అధీకృత వ్యక్తినే అనుమతిస్తాం. లాటరీ విజేత వెంటనే రిటైల్ ఎక్సైజ్ పన్నులో ఆరో వంతు సొమ్ము చెల్లించాలి. ఆపై అక్కడే ప్రొవిజనల్ లైసెన్సు ఇస్తాం. 16 నుంచి మద్యం అమ్మే వెసులుబాటు కల్పించాం. 30 రోజుల్లో బ్యాంకు గ్యారెంటీలు సమర్పించాలి. బందరులో నోబుల్ కళాశాల ఆవరణలో కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ ప్రక్రియ నిర్వహిస్తాం.



మూడు పద్ధతుల్లో చేసుకోవచ్చు..

దరఖాస్తులను మూడు పద్ధతుల్లో చేసుకునే వీలుంది. ఎన్టీఆర్ జిల్లాలో ఎనిమిది, కృష్ణా జిల్లాలో ఎనిమిది స్టేషన్లలో నేరుగా దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. డీడీలు జతచేసి నిర్ణీత దరఖాస్తు పూర్తి చేసి అందించాలి. రెండో పద్ధతిలో పూర్తిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయవచ్చు. ఎక్కడి నుంచైనా దరఖాస్తు చేసుకునే వీలుంది. క్రెడిట్, డెబిట్ కార్డు ద్వారా రూ.2 లక్షలు చెల్లించాలి. మూడో పద్ధతి హైబ్రిడ్ విధానంలో సీఎఫ్‌ఎంఎస్‌లో రూ.2 లక్షలు చలానా చెల్లించి దాన్ని అప్‌లోడ్ చేసి దరఖాస్తు చేయవచ్చు. మూడు పద్ధతులు ఉన్నందున అడ్డుకునే పరిస్థితి ఉండదని అభిప్రాయం. మరో మూడు రోజులు గడువు ఉండటంతో మరిన్ని వస్తాయని ఆశిస్తున్నాం.

నిబంధనల ప్రకారం..,

దుకాణాలను నిబంధనల ప్రకారం జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి(ఈఎస్) నిర్ణయించిన ప్రకారం ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ దుకాణాల లీజు గడువు ముగిసింది. మిగిలిన సరకు మద్యం డిపోలకు తరలిస్తాం. ఫర్నిచర్ కార్పొరేషన్‌కు అప్పగిస్తాం. ఒప్పంద ఉద్యోగుల విషయం ప్రభుత్వం నిర్ణయించాలి. ప్రస్తుతం లైసెన్సు పొందిన వ్యక్తులు వాకింగ్ స్టోర్సులా ఏర్పాటు చేసుకోవాలంటే అదనంగా రూ.5 లక్షల రుసుము కట్టాలి. అలాగే గొలుసు దుకాణాలకు తావు లేకుండా నిరంతరం నిఘా, పర్యవేక్షణ ఉంటుంది.

మూలా నక్షత్రం వేళ పటిష్ఠ బందోబస్తు

ఈనాడు డిజిటల్ - అమరావతి: మూలా నక్షత్రం పురస్కరించుకొని బుధవారం అదనంగా 1,100 మంది పోలీసులు, 110 హోల్డింగ్ టీంలు విధులు నిర్వర్తిస్తారని సీపీ రాజశేఖరబాబు వివరించారు. దుర్గాఘాట్‌లో మోడల్ గెస్ట్‌హౌస్‌లో మంగళవారం వివిధ శాఖల అధికారులతో మంత్రి ఆనం నిర్వహించిన సమీక్షలో సీపీ మాట్లాడుతూ.. కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలో ఫ్లైఓవర్ రహదారి మూసేస్తామనీ... కనకదుర్గ ఫ్లైఓవర్ పై ఎలాంటి ఆంక్షలు లేవన్నారు. ప్రకాశం బ్యారేజీ రహదారి రద్దీ మేరకు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. భక్తులు అధికంగా రానున్న నేపథ్యంలో మంగళవారం రాత్రి నుంచే గస్తీ పెంచుతున్నామనీ.. భక్తులకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామనీ... ప్రజలు కూడా సహకరించాలని కోరారు. డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అస్త్రం అనే టీం ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని' సీపీ పేర్కొన్నారు. సమావేశంలో దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.సృజన, ఆలయ ఈవో రామారావు తదితరులు పాల్గొన్నారు.



మూలానక్షత్రం సందర్భంగా చదువులమ్మను చూసేందుకు మంగళవారం రాత్రి 11 గంటల నుంచే కంపార్ట్‌మెంట్‌లో వేచి చూస్తున్న భక్తులు

చైతన్యదీప్తి.. జ్యోత్స్న

ఆమె మరణం తీరని లోటన్న ప్రముఖులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

సుంకర జ్యోత్స్న (55) మహిళా సమస్యలపై పోరాటం చేశారని పలువురు సంతాపం ప్రకటించారు. విద్యార్థి దశ నుంచే ఆమె ఉద్యమాలు చేశారు. మహిళల హక్కుల సాధకు కృషి చేశారు. మంగళవారం రాజస్థాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె మృతిచెందడం మహిళా లోకానికి తీరని లోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆమె భర్త సుంకర రాజేంద్రప్రసాద్ బెజవాడ బార్ అసోసియేషన్‌లో సీనియర్ న్యాయవాది. వీరికి ఇద్దరు కుమారులు ఉండగా, పెళ్లిళ్లు చేశారు.



ఇటీవల దసరా సాంస్కృతిక ఉత్సవాల్లో మాట్లాడుతున్న జ్యోత్స్న

బాలోత్సవ్ కమిటీ.. తరుణీ తరంగాలు

పిల్లల పండుగలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించేందుకు నగరంలో 2017లో అమరావతి బాలోత్సవ్ కమిటీని ఏర్పాటు చేశారు. బాలల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఏటా పండగలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కమిటీ కార్యదర్శిగా జ్యోత్స్న.. ఇతర సభ్యులతో కలిసి 6 పిల్లల పండగలను నిర్వహించారు. మహిళల కోసం 2018లో 'తరుణీ తరంగాలు' సంస్థను స్థాపించారు. ఆ సంస్థకు కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా ఆమె పనిచేశారు. 5 పండగలు నిర్వహించారు. వివిధ రంగాల్లో విస్తృతమైన సేవలు అందించిన మహిళలను సన్మానించేవారు. మహిళల హక్కులు తెలియజేయడం, సమస్యలపై పోరాటం చేసేందుకు 'సేఫ్' (స్టెప్ ఎహెడ్ ఫర్ ఈక్వాలిటీ' అనే సంస్థను 2022లో స్థాపించారు. దీనిద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.

ఉద్యమ నిర్మాతగా...

జ్యోత్స్న చిన్నప్పటి నుంచి వామపక్ష భావాలతో పెరిగారు. ఆమె తండ్రి గుళ్లపల్లి రామకృష్ణ ఇంజినీర్. కంకిపాడు మండలం తెన్నేరు గ్రామానికి చెందిన రామకృష్ణకు ఇద్దరు కుమారులు, కుమార్తె జ్యోత్స్న. 1973-74లో ఆమె మాంటిసోరి కళాశాలలో ఇంటర్ చదివారు. స్టెల్లా కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. ఎం.ఎ. లిటరేచర్ చదివారు. అప్పట్లో ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఐద్వా నగర అధ్యక్షురాలిగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా, సీపీఎం నగర కమిటీ సభ్యురాలిగా ఆమె పనిచేశారు. వామపక్ష భావాల వ్యాప్తికి కృషి చేశారు.

సంతాపాల వెల్లువ

జ్యోత్స్న మరణం తీరని లోటని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్‌కుమార్ సంతాపం ప్రకటించారు. విద్యార్థి, మహిళా ఉద్యమాల్లో చురుకుగా పనిచేసిన జ్యోత్స్న మరణం తీరని ఆవేదన కలిగించిందని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి.ప్రభావతి, డి.రమాదేవిలు పేర్కొన్నారు.

కుటుంబ సభ్యులకు పరామర్శ

జ్యోత్స్న మృతి వార్త తెలియగానే సీపీఎం, సీపీఐ, తెదేపా, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, న్యాయవాదులు, ఐద్వా, మహిళా సంఘాలు, బాలోత్సవ్ కమిటీ సభ్యులు దిగ్భ్రాంతికి గురయ్యారు. సీతారాంపురంలోని వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జ్యోత్స్న పార్థివదేహాన్ని బుధవారం విమానంలో విజయవాడకు తీసుకురానున్నారు.

చెత్త నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: చెత్త నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని పురపాలకశాఖ ప్రాంతీయ సంచాలకులు సీహెచ్ నాగనరసింహారావు సూచించారు. మంగళవారం ఆయన మచిలీపట్నం నగరపాలకసంస్థ కార్యాలయంలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్యవిభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల్లో తడి, పొడి చెత్త విభజన చేయాలన్నారు. తడిచెత్తను ఎరువుగా, పొడి చెత్తను రీసైక్లింగ్ చేసేందుకు అవసరమైన వనరులను సమకూర్చుకోవాలన్నారు. ప్రభుత్వం పట్టణాల్లో చెత్త సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటోందని, దానికి అనుగుణంగా అధికారులు కృషి చేయాలన్నారు. రెండు జిల్లాల పరిధిలోని డంపింగ్‌యార్డులు, అక్కడ ఉన్న చెత్త నిల్వలపై ఆరా తీశారు. రోజూ వచ్చే చెత్త ఎంత, అందులో తడి చెత్త ఎంత, పొడి చెత్త ఎంత ఉంటుందని వివరాలు తెలుసుకున్నారు. రోజువారీ వచ్చే చెత్తలో ఎంత జిందాల్ ప్లాంట్‌కు తరలిస్తున్నారని ప్రశ్నించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా చెత్తను బయోమైనింగ్ చేసేందుకు నిధులు కేటాయిస్తున్నందున.. వాటిని వినియోగించుకోవాలన్నారు. ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులపై ప్రశ్నించి. .ఇంకా ఎక్కడైనా పెండింగ్ ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజుతోపాటు వివిధ పట్టణాల కమిషనర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నీవులేని లోకంలో నేనెందుకు..!

రోడ్డు ప్రమాదంలో భర్త మృతి ❖ తట్టుకోలేక భార్య బలవన్మరణం

విజయవాడ (అజిత్‌సింగ్‌నగర్, మధురానగర్), న్యూస్‌టుడే

వారిద్దరూ ప్రేమించుకున్నారు. ఒకరంటే మరొకరికి పంచప్రాణాలు. పెద్దలను ఒప్పించి పెళ్లిపీటలెక్కారు. కోటి ఆశలతో కొత్త జీవితాన్ని ఆరంభించారు. ఎంతో అన్యోన్యంగా.. ప్రేమానురాగాలతో మెలుగుతున్నారు. జీవితం ఆనందంగా సాగిపోతున్న తరుణంలో రోడ్డు ప్రమాదం భర్తను కబళించింది. భార్య తట్టుకోలేకపోయింది. నీవులేని ఈ లోకంలో నేను ఎందుకని భావించి.. ఉరేసుకుని బలవన్మరణం పొందిన హృదయవిదారక ఘటన నగరంలో చోటుచేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. విజయవాడ నగర శివారులోని ప్రసాదంపాడుకు చెందిన రాచపూడి నాగరాజు (27) స్థానికంగా ఉన్న ఓ హోటల్‌లో టిఫిన్ మాస్టర్‌గా పనిచేస్తున్నారు. అయోధ్యనగర్‌కు చెందిన చల్లా ఉష (22)ను ప్రేమించారు. వీరిద్దరూ ఏడాది కిందటే పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. అయోధ్యనగర్‌లో కాపురం పెట్టారు. ప్రతి రోజూ సాయంత్రం 6 గంటలకు భర్త హోటల్‌కు వెళ్లి.. రాత్రి 11 గంటల తర్వాత ఇంటికి వచ్చేవారు. సోమవారం పనికి వెళ్లి, అర్ధరాత్రి అయినా ఇంటికి రాలేదు. మంగళవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అతడు మృతి చెందినట్లు భార్యకు సమాచారం వచ్చింది. ఉష తన బంధువులతో కలిసి అక్కడికి వెళ్లారు. విగతజీవిగా పడిఉన్న భర్తను చూసేసరికి తట్టుకోలేకపోయారు. గుండెలవిసేలా రోదించారు. గుణదల కుమ్మరిబజారుకు చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై.. భానునగర్ కూడలి నుంచి పడవలరేవు వైపు రాంగ్ రూట్‌లో అతి వేగంగా వెళుతూ నాగరాజు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టారు. గాయాలతో వారు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద తీవ్రతకు వాహనాల ముందు భాగాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.


నాగరాజు, ఉష (పాత చిత్రం)

మళ్లీ వస్తానని ఇంటికి వెళ్లి..

ఈ ఘటనపై మృతుడి భార్య ఉష.. గుణదల పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మంగళవారం ఉదయం 9.30 గంటల సమయంలో.. ఇంటికి వెళ్లొస్తానని ఉష తన తల్లి ఆదిలక్ష్మి చెప్పి వెళ్లారు. కొద్ది సేపటికి తల్లికి అనుమానం వచ్చి కుమార్తె ఇంటికి వెళ్లి చూడగా.. ఉరికి వేలాడుతూ కనిపించింది. అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు సమాచారం అందించగా.. వారు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. భర్త మరణాన్ని తట్టుకోలేక తన కుమార్తె ఆత్మహత్య చేసుకున్నట్లు ఆదిలక్ష్మి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదం.. ప్రేమికుల ప్రాణాలను బలిగొంది. రెండు కుటుంబాల్లో తీరని విషాదం నింపింది.

రెండేళ్లలో అంతర్జాతీయ క్రీడా ప్రాంగణాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, చిత్రంలో గిరీశా తదితరులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రానున్న రెండేళ్లలో అమరావతి వేదికగా అంతర్జాతీయ క్రీడా ప్రాంగణాలు క్రీడాకారులకు అందుబాటులోకి రానున్నాయని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. స్థానిక సీహెచ్ఆర్‌కే వీఎంసీ ఇండోర్ స్టేడియంలో మంగళవారం ప్రారంభమైన 'యోనెక్స్ సన్‌రైజ్ ఆలిండియా సబ్ జూనియర్(అండర్-15, 17) ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నీని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు 2027లో రాష్ట్రంలో జాతీయ క్రీడల నిర్వహణ దిశగా ముందుకెళ్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2002లో చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నపుడు ఆయన సారథ్యంలో హైదరాబాద్ ప్రధాన వేదికగా జాతీయ క్రీడలు జరిగాయని గుర్తు చేశారు. ఈ టోర్నీలో తలపడేందుకు దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన షట్లర్లు నగరానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. రాకెట్ చేతబట్టి ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. శాప్ ఎండీ పీఎస్ గిరీశా, ఆంధ్రా హాస్పిటల్స్ ఎండీ పీవీ రమణమూర్తి, ఏసీఏ పూర్వ కార్యదర్శి చుక్కపల్లి అరుణ్‌కుమార్, రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్, కార్యదర్శి పోలినేని అంకమ్మచౌదరి, కోశాధికారి ఎం.వంశీకృష్ణ, చార్టెడ్ అకౌంటెంట్స్ ఎస్.అక్కయ్య నాయుడు, పూర్ణలు పాల్గొన్నారు. మెయిన్ డ్రా పోటీల్లో భాగంగా తొలి రోజైన మంగళవారం మిక్స్‌డ్, డబుల్స్, సింగిల్స్ విభాగాల్లో పలువురు క్రీడాకారులు తొలి రౌండ్‌లో ఉత్సాహంగా పోటీపడి తమ సమీప ప్రత్యర్థులపై విజయం సాధించి రెండో రౌండ్‌లో ప్రవేశించారని టోర్నీ చీఫ్ రిఫరీ రాకేష్ శేఖర్ తెలిపారు.

దుర్గగుడి ఆదాయం రూ.57.18 లక్షలు

ఇంద్రకీలాద్రి: దసరా ఉత్సవాల్లో ఆరో రోజు దర్శనం టిక్కెట్లు, వివిధ సేవల ద్వారా దుర్గ గుడికి మంగళవారం రూ.57.18 లక్షలు ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. రూ.500 దర్శనం టికెట్ల ద్వారా రూ.24,13,500, రూ.300 టికెట్ల ద్వారా రూ. 6,11,100, రూ.100 టికెట్ల ద్వారా రూ. 4,69,800 ఆదాయం వచ్చింది. లడ్డూ ప్రసాద విక్రయాల ద్వారా రూ. 19 లక్షలు, తలనీలాల టోకెన్ల ద్వారా రూ.66,200 ఆదాయం సమకూరింది.

దసరా ఏర్పాట్లు అభినందనీయం


ప్రసంగిస్తున్న శివస్వామి

చిట్టినగర్, న్యూస్‌టుడే: సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం అందించే విధంగా చక్కటి ఏర్పాట్లు చేయటం హిందూ సమాజం ఏం కోరుకుంటుందో అది కళ్ల ముందర ఆవిష్కృతమైందని శైవక్షేత్రం పీఠాధిపతి శివస్వామి అన్నారు. శరన్నవరాత్రులలో మహాలక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారిని శివస్వామి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ రాజగోపురం వద్ద అన్యమతస్థులకు ప్రవేశం లేదని ఫ్లెక్సీ ఏర్పాటు చేయటం సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. హిందూ ధర్మాన్ని విశ్వసించేవారు ఎవరైనా అమ్మను దర్శించుకోవచ్చన్నారు. అన్ని సామాజిక వర్గాలు సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని ముక్తకంఠంతో కోరుకుంటున్నాయని, భాగ్యనగర్‌లో 60 మంది పీఠాధిపతులు, 150 హిందూ సంఘాలు కలిసి ఒక నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అమ్మ ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన విజయవంతమైందన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి బుడమేరు వరద సమయంలో అద్భుతంగా సేవలు అందించారన్నారు.

పాత్రికేయుల పిల్లలకు 50 శాతం రాయితీ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: 2024-25 విద్యా సంవత్సరానికి జిల్లాలోని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పాత్రికేయుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని కలెక్టర్ బి.సృజన మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు తెలియజేసి అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లాలోని ఉప విద్యాశాఖాధికారులు, ఎంఈవోలకు ఆదేశాలు జారీ చేశారు.

'విశాఖ ఉక్కు కర్మాగారంపై హామీ ఏది'

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంపై ప్రధాని మోదీ నుంచి సీఎం చంద్రబాబు నాయుడు ఎలాంటి హామీ పొందకపోవడం విచారకరమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి పోరాటం చేయడం మినహా. . రాష్ట్ర ప్రజల ముందు మరో మార్గం లేని పరిస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని విమర్శించారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ చిహ్నంగా ఉన్న విశాఖ ఉక్కుపై.. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కోరారు. రైల్వే జోన్ ప్రారంభిస్తున్నట్లు కేంద్రం గతంలో పలుమార్లు చెప్పినా.. ఇంత వరకు అమలు కాలేదని దుయ్యబట్టారు. మళ్లీ డిసెంబరులో ప్రారంభిస్తామనడం మభ్యపెట్టడమేనని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నెల రోజుల కిందట విడతల వారీగా రూ.500కోట్లు, రూ.2500కోట్లు ఇచ్చినట్లు ప్రకటించిన కేంద్రం.. ఇప్పుడు రూ.2800 కోట్లు విడుదల చేస్తున్నట్లు చెప్పడం లెక్కల గారడీ మాత్రమేనని విమర్శించారు. నిర్వాసితుల పరిహారంపై ప్రస్తావన లేకపోవడం అన్యాయమని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

అడుసుమిల్లి కుటుంబానికి పరామర్శ


శ్రీతిరుమలేష్‌ను వివరాలు అడిగి తెలుసుకుంటున్న మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ఇటీవల మృతి చెందిన విజయవాడ తూర్పు మాజీ ఎమ్మెల్యే అడుసుమిల్లి జయప్రకాశ్ కుటుంబ సభ్యులను మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. మొగల్రాజపురంలోని ఆయన నివాసానికి వెళ్లి జయప్రకాశ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యేగా, రాజకీయ విశ్లేషకుడిగా జయప్రకాశ్ తనదైన ముద్ర వేసుకున్నారని జగన్ పేర్కొన్నారు. జయప్రకాశ్ కుమారుడు శ్రీతిరుమలేష్‌తో పాటు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైకాపా తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, పార్టీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ ఉన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో / కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 525 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.90/-.

'వరదల్లో వైకాపా బురద రాజకీయం దారుణం'


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె. చిత్రంలో ఎమ్మెల్యేలు యార్లగడ్డ, వసంత కృష్ణ ప్రసాద్, బోడే ప్రసాద్

ఆటోనగర్, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా వరదలు వచ్చిన సమయంలో ఒక్క రూపాయి నష్టపరిహారం కూడా అందజేయలేదని ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, యార్లగడ్డ వెంకట్రావు, బోడే ప్రసాద్, వసంత కృష్ణప్రసాద్‌లు విమర్శించారు. మంగళవారం ఆటోనగర్ తెదేపా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ వరద పరిహారంపై వైకాపా నాయకులు చేస్తున్న ఆరోపణలను ఖండించారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఇటీవల కృష్ణా, బుడమేరు వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు 15 రోజుల్లోనే నష్టపరిహారం అందించిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్‌లా ఉత్తుత్తి బటన్ నొక్కలేదని, వరద బాధితుల ఖాతాలకు నష్ట పరిహారం నేరుగా జమ అయ్యేలా సీఎం చంద్రబాబు కృషి చేశారన్నారు. బుడమేరు వరదలకు గత వైకాపా ప్రభుత్వమమే కారణమన్నారు. వరద పరిహారం సెప్టెంబర్ 17 నాటికి 98 శాతం బాధిత కుటుంబాలకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేశామన్నారు. రాష్ట్రంలో రూ.6,800 కోట్ల మేర ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు భారీగా నష్టం వాటిల్లిందన్నారు. కృష్ణా నదికి 8 సార్లు వరద వచ్చిందని, ఆ రోజు సీఎంగా ఉన్న జగన్‌రెడ్డి ఒక్కసారి కూడా వచ్చి పరామర్శించలేదని, ఏ వ్యక్తికి డబ్బులివ్వలేదని మండిపడ్డారు. జగన్ పాలనలో గోదావరి వరదలు వస్తే కుళ్లిపోయిన 3 టమోటాలు, 2 బంగాళాదుంపలిచ్చి బాధితులను గాలికొదిలేశారని విమర్శించారు. ప్రజలు నిలదీస్తే కొన్ని చోట్ల కొంతమమందికి మాత్రమే రూ.1000 ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. చంద్రబాబు 11 రోజులు ఇంటికి వెళ్లకుండా కలెక్టరేట్‌లోనే ఉంటూ ప్రతి ఒక్కరికీ సాయమందేలా చూశారని, వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు 48 గంటల్లోనే రూ.5 లక్షల పరిహారం అందజేశారన్నారు. ప్రకాశం బ్యారేజీని పడవలతో ధ్వంసం చేసి లక్షలాది మందిని హతమార్చిడానికి జగన్‌రెడ్డి కుట్రలు పన్నారని గద్దె రామ్మోహన్, యార్లగడ్డ వెంకట్రావు, బోడే ప్రసాద్, వసంత కృష్ణప్రసాద్‌లు ఆరోపించారు.

బీడీఎస్ కోర్సుకు వన్‌టైం ఆప్షన్లు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ప్రస్తుత విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు దంత వైద్య కళాశాలల్లో అందుబాటులో ఉన్న బీడీఎస్ కన్వీనర్ కోటా సీట్ల ప్రవేశానికి వన్‌టైం ఆప్షన్ల నమోదు చేసుకోవాలని విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం కోరింది. గత నెల 11వ తేదీన తుది విడత ప్రాధాన్య క్రమం వెల్లడించగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మంగళవారం రాత్రి 9 గంటల నుంచి 11వ తేదీ రాత్రి 9గంటల్లో ఆప్షన్లు కసరత్తు చేసుకోవాలి. ప్రభుత్వ దంత కళాశాలల్లో కన్వీనర్ కోటా 119 బీడీఎస్ సీట్లు, ప్రైవేటు వైద్య కళాశాలల్లో 'ఎ' కేటగిరీ కింద 700 సీట్లను అందుబాటులో ఉంచారు.

మరో రోజు పొడిగింపు.. రాష్ట్రంలోని ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ యాజమాన్య కోటా ప్రవేశానికి ఈ నెల 4వ తేదీన రెండో విడత కౌన్సెలింగ్‌లో సీట్ల కేటాయింపులు వచ్చిన విద్యార్థులకు గడువును మరో రోజు పొడిగించారు. సీట్లు పొందిన ఆయా కళాశాలలో ఈ మంగళవారం మధ్యాహ్నం 3 గంటల్లోగా చేరాల్సి ఉన్నా దీనిని బుధవారం మధ్యాహ్నం 3గంటల వరకు చేరే అవకాశం కల్పించారు. అలాగే ప్రైవేటు వైద్య కళాశాల చేరని విద్యార్థుల పేర్లను 9వ తేదీ 4గంటల్లోగా ప్రిన్సిపల్స్ అంతా విశ్వవిద్యాలయానికి పంపాల్సి ఉంటుంది.

యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలను కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఉపాధి కల్పన అధికారి విక్టర్ బాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డీఆర్‌డీఏ-సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ శిక్షణ కేంద్రం(కబేళా) ఉద్యోగమేళాలు నిర్వహించగా మొత్తం 156 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 50 మంది ఎంపిక కాగా.. 35 మంది తదుపరి పరీక్షలకు ఎంపికయ్యారు. ఈ రెండు ఉద్యోగ మేళాలకు ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, గోదావరి ఆంధ్రా కో-ఆపరేటివ్ సొసైటీ, జీనియస్ కన్సల్టెంట్స్ లిమిటెడ్, ఇంటిగ్రిటీ హోమ్ సొల్యూషన్స్, ఆర్క్ సెక్యూరిటీస్ అండ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్, రిలయన్స్ రిటైల్ లిమిటెడ్, ఫ్లిప్‌కార్ట్, వరుణ్ మోటార్స్ సంస్థలు పాల్గొన్నాయి. ఇంటర్వ్యూలను జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయసారథి, కబేళా ఎన్ఏసీ అధికారి గుర్రం పవన్ కుమార్‌లు పర్యవేక్షించారు.

19న వాంబే కాలనీలో వైద్య శిబిరం

ఈనాడు, అమరావతి: విజయవాడ వాంబే కాలనీలో 19న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి మజ్జి బబిత తెలిపారు. ఇటీవల సంభవించిన వరదల కారణంగా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న వాంబే కాలనీ వాసులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపీ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శిబిరం ఏర్పాట్లపై మల్కాపురంలోని కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి సుహాసిని, సంస్థ ఉప కార్యదర్శి హెచ్.అమర రంగేశ్వరరావు, సహాయ కార్యదర్శి జేజేశ్వరరావు పాల్గొన్నారు.

? రెడ్డిగూడెం గ్రామంలోని పంచాయతీ ఆఫీసు దగ్గర్లో మురుగు కాల్వల్లో నీరు తారురోడ్డు పైకి చేరి జనం అవస్థలు పడుతున్నారు.
- స్థానికుడు -ప్రసాద్.

✔ మురుగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం - ఎస్.రామారావు, పంచాయతీ కార్యదర్శి. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

ఆర్థిక సాయం అందజేత

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: కృష్ణామిల్క్ యూనియన్ తిరువూరు క్లస్టర్ పరిధిలోని మద్దులపర్వ పాలకేంద్రంలో పనిచేస్తున్న ముక్కాల శ్రీనివాసరెడ్డి ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. దీంతో యూనియన్ నుంచి మంగళవారం ఆయనకు రూ.20 వేలు ఆర్థిక అందించారు. కార్యక్రమంలో తిరువూరు క్లస్టర్ మేనేజర్ శ్రీ.సాంబశివ మూర్తి, కేంద్రం అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మీ, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

తిరువూరు
• తిరువూరు • మైలవరం

మండలం యూనిట్‌గా దుకాణాల కేటాయింపు

మైలవరం, న్యూస్‌టుడే: నూతన మద్యం విధానం ప్రకారం మండలం యూనిట్‌గా దుకాణాలను కేటాయించినట్లు ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామాల్లో దుకాణాల అపోహతో టెండర్లు వేస్తున్నారని, కానీ మండలంలో కేటాయించిన దుకాణాన్ని లాటరీలో పొందిన వారు, ప్రతిపాదిత మండలంలోని ఏ గ్రామంలోనైనా ఏర్పాటు చేసుకోవచ్చని వివరించారు. మైలవరం సర్కిల్‌లోని మైలవరం మండలం, జి.కొండూరు మండలానికి 4 దుకాణాల చొప్పున, రెడ్డిగూడెం మండలానికి రెండు దుకాణాలను కేటాయించగా, టెండర్లను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మూడు మండలాల పరిధిలోని 10 దుకాణాలకు మంగళవారం నాటికి 260 టెండరు దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందేలా చూడండి


మాట్లాడుతున్న ఎంపీపీ వసుజాక్షి, పక్కన ఎంపీడీవో, ఈవోపీఆర్డీ

విస్సన్నపేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఉప సర్పంచులు, వార్డు సభ్యులు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులకు సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని మండలాధ్యక్షురాలు నీలం మేరీ వసుజాక్షి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సదరు ప్రజాప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ తరగతిలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారుల సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుల్లో తరచూ పర్యటిస్తూ, ఆక్రమిత నివాసితుల సమస్యలను తెలుసుకుని పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఎంపీడీవో ఎస్. చిన్నరాట్నాలు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ హరికృష్ణ కూడా సభ్యుల బాధ్యతలను వివరించారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు పంచాయతీ రాజ్ చట్టంపై పూర్తి అవగాహన ఉండాలని, తమను ఎన్నుకున్న ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని ఈవోపీఆర్డీ డి.బాబూరావు, పరిపాలనాధికారి ఎం.సలీమ్ సూచించారు. మండల పరిధిలోని ఉప సర్పంచులు, ఎంపిక చేసిన వార్డు సభ్యులకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ తరగతిలో వారు పలు సూచనలు అందజేశారు.

స్వర్గపురి వాహనానికి రూ.లక్ష విరాళం


తోసా సభ్యులకు నగదు అందజేస్తున్న దాతలు

తిరువూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని మునుకుళ్ల రోడ్డులో పోతుల చెరువు వద్ద తిరువూరు పూర్వ విద్యార్థుల సంఘం (తోసా) ఆధ్వర్యంలో నిర్మించిన స్వర్గపురికి పార్థివదేహాలు తరలించేందుకు అవసరమైన వాహనం కొనుగోలుకు తిరువూరుకు చెందిన నాళ్ల నారాయణరావు, అనసూయమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు అప్పారావు, శ్రీనివాసరావు మంగళవారం రూ.లక్ష విరాళం అందజేశారు. దాతలకు తోసా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

గురువులపై తగ్గనున్న భారం

ఇబ్రహీంపట్నం(గ్రామీణం), న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులపై బోధనేతర పని భారం తగ్గించేందుకు బోధనేతర యాప్‌ల నిర్వహణను పాఠశాలల యాజమాన్య కమిటీలకు, సచివాలయ సంక్షేమ సహాయకులకు అప్పగించింది. ఇటీవల జిల్లాలో పాటు ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలం, కొండపల్లి పురపాలిక పరిధిలో కూడా ఎస్ఎంసీల ఎన్నికలు జరిగాయి. ఈ నేపథ్యంలో పాఠశాల కమిటీ సభ్యులు సచివాలయ సంక్షేమ సహాయకులు మరుగుదొడ్ల చిత్రాలు తీయాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వీరు తీసిన చిత్రాలు ఐఎంఎంఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

గతంలో ఇలా..

వైకాపా ప్రభుత్వంలో ఉపాధ్యాయులపై పలు రకాల యాప్‌ల నిర్వహణ భారం మోపారు. దీంతో ఉపాధ్యాయులు బోధనకన్నా బోధనేతర పనుల భారం ఎక్కువైంది. తమకు ఇతర పనులు చెప్పొద్దని ఉపాధ్యాయులు పోరాటాలు చేసినా వైకాపా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. గత్యంతరం లేని పరిస్థితుల్లో చిత్రాలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేసేవారు. దీంతో బోధన కన్నా బోధనేతర విధులకే ప్రాధాన్యం ఇవ్వాల్సి వచ్చింది.

పాఠశాలల వివరాలు	ప్రాథమిక	ప్రాథమికోన్నత	ఉన్నత	విద్యార్థులు	పారిశుద్ధ్య కార్మికులు
గ్రామీణం	7	3	2	2100	12
పురపాలిక	18	3	5	3236	31

బోధనేతర పనుల నుంచి ఉపశమనం


జూపూడి పాఠశాలలో మరుగు దొడ్డను ఫొటో తీస్తున్న సంక్షేమ సహాయకురాలు

తల్లిదండ్రుల కమిటీలకు భాగస్వామ్యం

విద్యార్థులు వినియోగించే మరుగుదొడ్ల పరిశుభ్రంగా ఉండే విధంగా చూడటంలో తల్లిదండ్రుల కమిటీల సూచనలు కీలకం. అందుకు నిర్వహణ పనుల్లో వారిని భాగస్వాములను చేశారు. ఎక్కడైనా అపరిశుభ్రంగా ఉన్నా, మరమ్మతులకు గురైనట్లు ఉన్నా తక్షణం ప్రధానోపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే వెసులుబాటు ఇకమీదట కలగనుంది.

వారంలో రెండు రోజులు చొప్పున

యాజమాన్య కమిటీ సభ్యులు బుధ, శుక్రవారాలు, సంక్షేమ కార్యదర్శులు సోమ, గురువారాల్లో మరుగు దొడ్ల చిత్రాలు తీసి వాటిని సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. వీరికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య పాస్‌వర్డ్‌లు కేటాయించారు. ఆ సంఖ్యతో ఐఎంఎంఎస్ యాప్ తెరచి మరుగుదొడ్ల చిత్రాలను అప్‌లోడ్ చేయడంపై వారికి అవగాహన కల్పించారు.

హెచ్ఎంల పర్యవేక్షణ

ఐఎంఎంఎస్ యాప్‌లో కొత్తగా ఇన్‌స్పెక్టర్ ఫామ్ పేజీ చేర్చారు. ప్రధానోపాధ్యాయులు ప్రతి రోజు సాయంత్రం 3 నుంచి 4 గంటల మధ్య మరుగుదొడ్లను పరిశీలించి అవసరమైన రసాయనాలు ఉన్నాయా, పారిశుద్ధ్య కార్మికుల హాజరు తదితర వివరాలను ఆ పేజీలో నమోదు చేయాల్సి ఉంది.

పాఠశాల అభివృద్ధి కమిటీల బాధ్యత

పాఠశాల అభివృద్ధి కమిటీలు కృషి చేయాలి. వారంలో రెండు రోజులు యాజమాన్య కమిటీలు, మరో రెండు రోజులు సంక్షేమ కార్యదర్శులు చిత్రాలు తీసి అప్‌లోడ్ చేయాలి.
- పుష్పలత, ఎంఈవో

మధిర బ్రాంచి కెనాల్‌లో పెరిగిన నీటి సరఫరా


ఎన్నెస్పీ రెండో జోన్ పరిధిలోని నిదానపురం మేజర్‌లో ప్రవహిస్తున్న సాగర్‌జలాలు

గంపలగూడెం, న్యూస్‌టుడే: ఎన్నెస్పీ రెండో జోన్ పరిధిలోని మధిర బ్రాంచి కెనాల్‌కు మంగళవారం కల్లూరు మండలం కప్పలబంధం నియంత్రిక నుంచి 1,115 క్యూసెక్కుల సాగర్‌జలాల విడుదల చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మంగళవారం గరిష్ఠంగా నీరు విడుదల అవడంతో కాల్వలో నిండుగా ప్రవహిస్తున్నాయి. గంపలగూడెం మండల సరిహద్దులోని 23వ కి.మీ వద్దకు కూడా 415 క్యూసెక్కులు చేరాయి. దీంతో గంపలగూడెం, పెనుగొలను సెక్షన్ల పరిధిలో మేజర్ల వారీగా గంపలగూడెం 30, ఊటుకూరు 50, పెదకొమిర 25, మధిర 45, నిదానపురం 70 క్యూసెక్కులు చొప్పున సరఫరా చేస్తున్నట్లు ఏఈ మహేష్ తెలిపారు. ఆయకట్టులో రైతులు సాగు చేసిన పత్తి, మిరప, వరి, ఉద్యాన పంటలకు సాగర్‌జలాలతో నీటి తడులు అందిస్తున్నారు. మండుతున్న ఎండలకు నీటి తడులకు అందక ఎండు ముఖం పట్టిన పంటలకు సాగర్‌జలం ఊపిరి పోసిందని రైతులు తెలిపారు. మరో నాలుగైదు రోజులు వరకు కాల్వకు నీటి సరఫరా ఉంటుందని ఏఈ పేర్కొన్నారు.

వరిలో పొట్ట దశలోనే తెగుళ్లు అధికం


రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయాధికారులు

వాముకుంట్ల (తిరువూరు), న్యూస్‌టుడే: వరిలో పొట్ట దశలోనే ఆకు ముడుత, గొంగళి పురుగు ఎక్కువగా ఆశించి పంట నష్టం జరిగే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారిణి పిట్టల పద్మ సూచించారు. మండలంలోని వాముకుంట్లలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో వరి పంటను పరిశీలించారు. చీడపీడల ఉనికిని గుర్తించి నియంత్రణ చర్యలు చేపట్టాలని, చిరు పొట్ట దశలో వరి దుబ్బుకు లార్వాలు, పురుగులు ఉంటే నియంత్రణకు పిచికారీ చేయాల్సిన మందులు, మోతాదును సూచించారు. సర్పంచి వి.సత్యనారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు పాటించండి

గొల్లమండల(ఎ.కొండూరు), న్యూస్‌టుడే: రబీలో మొక్కజొన్న సాగు చేసే రైతులు సమగ్ర సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులు పాటిస్తే మేలైన దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి ఎస్‌కే.టిప్పుసుల్తాన్ సూచించారు. మండలంలోని గొల్లమండలలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పత్తి తదితర పంటలు పరిశీలించారు. రబీ మొక్కజొన్న అక్టోబరు 15 నుంచి నవంబరు 15 మధ్య సాగు చేయవచ్చన్నారు. విత్తన ఎంపిక, శుద్ధి, నాటే విధానం, మందుల పిచికారీపై వివరించారు. ఏఈవో అగ్నిపర్తి రామచంద్రరావు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.


రైతులతో కలిసి పంటలు పరిశీలించిన ఏవో టిప్పుసుల్తాన్

బాధిత రైతులకు పరిహారం ఇప్పించాలి


జిల్లా వ్యవసాయాధికారిణి నాగమణెమ్మకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: నకిలీ మొక్కజొన్న విత్తనాలతో నష్టపోయిన కౌలు రైతులకు న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా వ్యవసాయాధికారిణి నాగమణెమ్మకు సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. విత్తనాలు విక్రయించిన తిరువూరుకు చెందిన సదరు డీలరుపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అతడి నుంచి బాధిత రైతులకు నష్టపరిహారం ఇప్పించాలన్నారు. ఆమె కూడా స్పందించి సదరు రైతులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సీపీఐ అనుబంధ జిల్లా కౌలు రైతుల సంఘం కార్యదర్శి ఎం.డేవిడ్, రైతులు రంగారావు, రాఘవులు, విజయలక్ష్మి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ఒకరి బలవన్మరణం

గంపలగూడెం, న్యూస్‌టుడే: ఓ యువకుడు సోమవారం రాత్రి ఉరేసుకుని మృతిచెందిన ఘటనపై పోలీసులు కేసునమోదు చేశారు. ఎస్సై ఎస్.శ్రీను తెలిపిన వివరాల మేరకు తూర్పు ఎస్సీవాడకు చెందిన కోట వెంకటేష్ (29) స్థానికంగా జె.రామారావు వద్ద డెకరేషన్ పనులకు వెళ్తుంటాడు. ఆదివారం రాత్రి బయటకు వెళ్లిన అతడు సోమవారం రాత్రి వరకు ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు గాలించగా తాను డెకరేషన్ పనులు చేస్తున్న యజమాని అద్దెకు తీసుకున్న షాపులో ఉరేసుకుని కనిపించాడు. తల్లి కోట మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. తిరువూరు ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు.

మృతి చెందిన యువకుడి ఆచూకీ లభ్యం

తిరువూరు, న్యూస్‌టుడే: పట్టణ సమీప కట్లేరు వాగు వద్ద మృతి చెందిన యువకుడి ఆచూకీ లభ్యమైనట్లు ఎస్సై సత్యనారాయణ మంగళవారం తెలిపారు. సోమవారం సాయంత్రం కట్లేరు వాగు వద్ద గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యమైన సంగతి తెల్సిందే. తిరువూరుకు చెందిన వంగూరు గోపాలకృష్ణ (19)గా గుర్తించామన్నారు. పత్రికలో వచ్చిన సమాచారం ఆధారంగా తల్లిదండ్రులు మార్చురీ వద్ద యువకుడిని గుర్తించినట్లు వెల్లడించారు. తండ్రి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

యాజమాన్య పద్ధతులపై సూచనలు


రైతులకు సూచనలిస్తున్న ఆర్.సురేష్

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని నాగులూరులో మంగళవారం వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి ఆర్.సురేష్ పంటలకు యాజమాన్య పద్ధతులు, తెగుళ్ల నివారణలపై రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఉద్యానాధికారి నరేంద్ర కుమార్ మామిడి, ఆయిల్‌పామ్, కూరగాయలు సాగులపై రాయితీల గురించి వివరించారు. కార్యక్రమంలో రైతులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వామ్మో మోకాలి లోతు గుంతలు


మునగపాడు సున్నంపాడు గ్రామాల మధ్యలో కేజీవై రహదారి దుస్థితి

జి.కొండూరు నుంచి గంగినేని వెళ్లే (కేజీవై) రహదారికి కనుచూపు మేరలో మోక్షం కలిగే భాగ్యం కనిపించడం లేదు. మోకాలి లోతు గోతులతో నిత్యం నరకం అనుభవిస్తున్నామని అటుగా ప్రయాణించే ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఏళ్లు గడుస్తున్నా.. ప్రభుత్వాలు మారినా రహదారి విస్తరణ పనులు ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. గత ప్రభుత్వం హయాంలో విస్తరణ పనులు ప్రారంభించి బిల్లులు రాకపోవడంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీంతో కూటమి ప్రభుత్వం పై ప్రజలు ఆశలు పెంచుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిలిచిపోయిన బిల్లులు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకుని పనులు తిరిగి ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, జి.కొండూరు


ఇబ్రహీంపట్నం గ్రామీణం కొటికలపూడిలో రూ.10,10,116 కరెన్సీ నోట్లతో అలంకరణ


ఎన్టీటీపీఎస్ అభయసాయి మందిరంలో రూ.1,25,000 నగదుతో..


మైలవరం రేణుకమ్మ ఆలయంలో లక్ష్మీదేవిగా..


తిరువూరు ఎన్నెస్పీ కాలనీలో..

సిరుల తల్లి.. కల్పవల్లి

తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లో దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆరో రోజైన మంగళవారం అమ్మవారి ప్రతిమలను శ్రీ మహాలక్ష్మీ దేవిగా అలంకరించారు. స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొని సకల ఆరోగ్యాలు సిరిసంపదలు ప్రసాదించమని వేడుకున్నారు. కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుంకుమ పూజల్లో అధిక భక్తులు పాల్గొన్నారు. పలుచోట్ల చిన్నారులు, యువతులు మహిళలు బతుకమ్మ పేర్చి కోలాటమాడారు. - న్యూస్‌టుడే బృందం


తిరువూరు కూరగాయల మార్కెట్ కూడలిలో..


కొండపల్లి చెన్నకేశవ, రామాలయంలో..


మైలవరం: బతుకమ్మ ఆడుతున్న మహిళలు..


విస్సన్నపేట : పుత్రేల మారెమ్మ తల్లి గుడిలో


జి.కొండూరు : వెల్లటూరులో..


గంపలగూడెం : గుళ్లపూడిలో..

వార్డు సభ్యులకు శిక్షణ తరగతి నేడు

తిరువూరు, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామ పంచాయతీ ఉప సర్పంచులు, ఎంపిక చేసిన వార్డు సభ్యులకు మండల పరిషత్ కార్యాలయంలో బుధ, గురువారం పంచాయతీ రాజ్ వ్యవస్థలో 10 అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పీవీఎస్.నాగేశ్వరరావు తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో సదరు ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు.

'మా పురపాలికను పట్టించుకోండి'

కొండపల్లి, న్యూస్‌టుడే: విష జ్వరాల బారిన పడి పురపాలిక ప్రజలు మృతిచెందుతున్నారని ఐదో డివిజన్ కౌన్సిలర్ దయాసాగర్ పురపాలిక దుస్థితిపై సామాజిక మాధ్యమాల్లో ఆవేదన వ్యక్తం చేశారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, గున్యా వంటి విష జ్వరాలు తీవ్రంగా ఉన్నాయని.. సంబంధిత అధికారులు జ్వరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఆయా వార్డుల్లో దోమల మందు పిచికారీ చేయించాలని కోరారు.

వినియోగదారులకు అవగాహన కల్పించాలి


మాట్లాడుతున్న విజయవాడ రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హనుమయ్య

కొండపల్లి, న్యూస్‌టుడే: విద్యుత్తు అదనపు లోడు వినియోగంలో వినియోగదారులకు సంస్థ సిబ్బంది అవగాహన కల్పించాలని విజయవాడ రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యు.హనుమయ్య అన్నారు. కొండపల్లి సెక్షన్ పరిధిలో విద్యుత్తు శాఖ సిబ్బంది మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఎక్కువ మంది వినియోగదారులకు విద్యుత్తు లోడు విషయంలో స్పష్టత ఉండదన్నారు. విద్యుత్తు బిల్లులు సకాలంలో చెల్లించేందుకు గడువు వివరాలను వారికి సిబ్బంది తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అక్రమంగా విద్యుత్తు వాడేవారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. 42 బృందాలు 3,031 సర్వీసులు తనిఖీలు చేశాయన్నారు. వాటిల్లో 168 సర్వీసులపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుముగా రూ.6.40లక్షలు విధించామని చెప్పారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఈఈ కె.వెంకటేశ్వరరావు, ఏడీఈ కొండలరావు, హరికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు 340 దరఖాస్తులు

తిరువూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ వద్ద నెలకొన్న సందడి


నమోదుకు వచ్చిన దరఖాస్తుదారులు


ఈ టోకెన్లు అందజేస్తున్న సీఐ వర్మ

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: మద్యం దుకాణాలకు దరఖాస్తు చేస్తున్న వారితో మంగళవారం తిరువూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ కోలాహలంగా మారింది. శుక్రవారంతో మద్యం దుకాణాల దరఖాస్తు గడువు ముగియనుండడంతో దరఖాస్తుదారులు పోటీపడుతున్నారు. నియోజకవర్గంలోని తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, ఎ.కొండూరు మండలాల్లో 16 మద్యం దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వాటిని దక్కించుకునేందుకు అధిక సంఖ్యలో దరఖాస్తులు అందాయి. మంగళవారం సాయంత్రం వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌తో కలిపి 340 దరఖాస్తులు అందాయని ఎక్సైజ్ సీఐ వర్మ తెలిపారు. వైకాపా పాలనలో ప్రభుత్వమే దుకాణాలను నిర్వహించింది. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులు దుకాణాలు ఏర్పాటుకు అనుమతించింది. దీంతో గత మూడు రోజుల నుంచి మద్యం వ్యాపారంపై దృష్టి సారించిన వారంతా రూ.2 లక్షలు రుసుం చెల్లించేందుకు బ్యాంకుల్లో డీడీలు తీసుకుని ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తున్నారు. దరఖాస్తు చేయడం పూర్తయిన వారికి లాటరీలో పాల్గొనేందుకు సీఐ వర్మ ఈ టోకెన్లు అందజేస్తున్నారు. ఎక్సైజ్ సీఐతో పాటు ఎస్సైలు సీహెచ్.వెంకటకుమార్, వి.కృష్ణవేణి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

విజయవాడ తూర్పు

స్కందమాతా వందనం


అమ్మవారి ఊరేగింపు


అలంకరణలో జగన్మాత


మహిళల కుంకుమ పూజలు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం అమ్మవారు స్కంద మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. మహారుద్రాభిషేకం, శత చండీహోమం, దశ మహావిద్యాహోమాలు, కుంకమార్చన, గోపూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని ఊగించారు.

దత్తపీఠంలో వైభవంగా దసరా వేడుకలు


శ్రీమహాలక్ష్మి అలంకరణలో రాజరాజేశ్వరి అమ్మవారు


పూజలో భక్తులు

పటమట, న్యూస్‌టుడే: పటమట దత్త పీఠంలోని శ్రీమరకత రాజరాజేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో 6వ రోజు అమ్మవారు శ్రీమహాలక్ష్మిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. సుదర్శన సహిత నారాయణాక్షరి హోమం, 1008 కలువ పూలతో హోమం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి బంగారు పుష్పాలతో అర్చన చేసి పల్లకీలో ఊరేగించారు. బుధవారం మూల నక్షత్రం కావడంతో ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలు, అనంతరం వారికి పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

'ఉత్తుత్తి బటన్లు నొక్కడం జగన్‌కే సొంతం'


పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్

కృష్ణలంక: గత ప్రభుత్వంలో జగన్ మాదిరిగా ఉత్తుత్తి బటన్‌లు నొక్కలేదని.. కూటమి ప్రభుత్వంలో వరద బాధితులందరికీ నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో పరిహారం జమ చేస్తున్నామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 18వ డివిజన్‌లో మంగళవారం ఆయన పర్యటించి డ్రెయినేజీ సమస్య గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలను పారిశుద్ధ్య సిబ్బందితో దగ్గరుండి తీయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్‌లో మురుగు సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు.

'ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలి'

గాంధీనగర్, న్యూస్‌టుడే : ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు ఛత్తీస్‌గఢ్‌లోని అన్ని ఎన్‌కౌంటర్లపై న్యాయవిచారణ జరిపించాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలుకా చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విజయవాడ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో ఎక్కువ మంది మరణించడం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు. మృతులు ఎంత మంది ఉన్నారో ఇప్పటికీ ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించలేదని విమర్శించారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న అధికారులను అక్కడి ముఖ్యమంత్రి అభినందించడం సరికాదన్నారు. మృతుల్లో చాలా మంది ఆదివాసీలేనని. . వారిలో 13 మంది మహిళలు ఉన్నారని గుర్తు చేశారు. ఆదివాసీలను నిర్మూలించడానికి చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు వై.వెంకటేశ్వర్లు, వి.హనుమంతరావు, కె.కృష్ణ, మంజరి లక్ష్మి, రివేరా తదితరులు పాల్గొన్నారు.

23న నర్సింగ్ అసోసియేషన్‌కు ఎన్నికలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: ఏపీ నర్సింగ్ అసోసియేషన్ జిల్లా యూనిట్‌కు ఈ నెల 23న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి ఎ.ధర్మారావు ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ విజయవాడ ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో మంగళవారం నిర్వహించారు. హాస్పిటల్‌లో నోటీస్ బోర్డులో పెట్టడంతో పాటు ఎన్నికలపై హెడ్, స్టాఫ్ నర్సులకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. అసోసియేషన్‌కు ఈ నెల 14న నోటీసు ఇస్తామన్నారు. 16న నామినేషన్ల స్వీకరణ, 17న పరిశీలన, 18న ఉపసంహరణ జరుగుతుందని తెలిపారు.

రైఫిల్ షూటింగ్ జట్ల ఎంపిక పోటీలు


తలపడుతున్న షూటర్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: తాడిగడపలోని ది ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్‌లో మంగళవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఉమ్మడి కృష్ణా జిల్లా అండర్-19 బాలబాలికల రైఫిల్ షూటింగ్ జట్ల ఎంపిక పోటీల్లో పలు ప్రాంతాల నుంచి సుమారు 35 మంది షూటర్లు తలపడ్డారు. అకాడమీ చీఫ్ కోచ్ సుబ్రహ్మణ్యేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన పోటీలో బాలబాలికలకు ఎయిర్ రైఫిల్ పీప్ సైట్, ఎయిర్ రైఫిల్ ఓపెన్ సైట్, ఎయిర్ పిస్టల్ విభాగాల్లో పోటీ పడ్డారని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యనిర్వాహక కార్యదర్శి వి.రవికాంత తెలిపారు. ఎంపిక పోటీలో ప్రతిభగల షూటర్లను జిల్లా జట్టుకు ఎంపికచేసి తుది జట్టును త్వరలో ప్రకటిస్తామని ఆమె చెప్పారు.

రోబోటిక్స్‌పై కార్యశాల

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రోబోటిక్స్ రంగంలో పరిశోధనలు కీలకమని చెప్‌ట్రానిక్స్ కంపెనీ డైరెక్టర్ నితిన్ జి.ఆచార్య అన్నారు. ఆంధ్రా లయోలా ఇంజినీరింగ్ కళాశాల గత రెండు రోజులుగా రోబోటిక్స్‌పై జరుగుతున్న కార్యశాల మంగళవారంతో ముగిసింది. రోబోటిక్స్ సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు, ప్రయోగాలపై విద్యార్థులకు వివరించారు. వర్ధమాన ప్రగతిలో రోబోటిక్స్ పాత్రను ఆయన ఆవిష్కరించారు. డైరెక్టర్ జోజిరెడ్డి, సహాయ డైరెక్టర్లు బాలస్వామి, ప్రిన్సిపల్ ఒ.మహేష్, ఐక్యూఏసీ సమన్వయకర్త క్యాండీ డికొజా, ఈఈఈ విభాగాధిపతి జి.నవీన్ కుమార్‌లు పాల్గొన్నారు.

మహాలక్ష్మికి నీరాజనం


పటమట: దర్శిపేటలో


లబ్బీపేట శిర్డి సాయిబాబా ఆలయంలో..


శ్రీసీతా రామాలయంలో..


మాచవరం: దుర్గామల్లేశ్వర ఆలయంలో..


మొగల్రాజపురం ధనకొండపై..


లబ్బీపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో..


కరెన్సీనగర్: సాయిబాబా మందిరంలో..

విజయవాడ తూర్పు నియోజకవర్గంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ఆలయాలు, మండపాలు జగన్మాత నామస్మరణతో మారుమ్రోగుతున్నాయి. అభిషేకాలు, హోమాలు, కుంకుమ పూజల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో రాత్రి వేళ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం అమ్మవారు మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. - న్యూస్‌టుడే బృందం


మాచవరం మూలకీలాద్రిపై..


కరెన్సీనగర్ దాసాంజనేయ ఆలయంలో..

సమ్మోహనం.. అనన్య నాట్యం


ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా మంగళవారం రాత్రి హైదరాబాద్ మాదాపూర్‌కు చెందిన అనన్య సూరపనేని నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది. గజవదనా, సరస్వతి, కామాక్షి స్తుతి, దుర్గా తరంగం, శివ స్తుతి అంశాలు ప్రదర్శించింది. అనంతరం నిర్వాహకులు ఆమెను సత్కరించారు.


అనంత్ డైమండ్స్ ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ

వరదల సమయంలో చంద్రబాబు కార్యాచరణ దేశానికి ఆదర్శం


మాట్లాడుతున్న బుద్ధా వెంకన్న

కృష్ణలంక, న్యూస్‌టుడే: వరదల సమయంలో చంద్రబాబు కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మాజీ ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్ బుద్ధా వెంకన్న అన్నారు. ఎంజీ రోడ్డులోని ఓ హోటల్ మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు కృషి వల్లే వరదల నుంచి బయటపడినట్లుగా బాధిత ప్రజలే స్వయంగా చెప్పారని, కానీ వీటిని భరించలేకనే వైకాపా నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. వరదలను అడ్డంపెట్టుకుని దోపిడీకి పాల్పడ్డారంటున్న వారి మాటలన్నీ సత్యదూరాలన్నారు. వారికి దమ్ముంటే వరద సహాయంలో అవినీతి విషయంపై బహిరంగంగా చర్చకు రావాలన్నారు. వరదల్లో ప్రజలు అల్లాడుతుంటే ఏసీ గదిలో కూర్చున్న వ్యక్తి జగన్ అని..ఏరోజూ బురదలో అడుగు పెట్టి ప్రజలను కలవని వ్యక్తి జగన్‌గా పేర్కొంటూ అటువంటి వ్యక్తి ప్రజల కోసం మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేయాలన్న వైకాపా కుట్రలను తిప్పి కొడతామని, జగన్ ఇప్పటికైనా మనసు మార్చుకుని ప్రజాసేవ చేయడాన్ని అలవాటు చేసుకోవాల్సిందిగా వెంకన్న హితవు పలికారు.

రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు జిల్లా జట్లు


ఎంపికైన ఉమ్మడి కృష్ణా బాలబాలికల జట్లతో కమిటీ సభ్యులు, సంఘం ప్రతినిధులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురంలో ఈ నెల 10 నుంచి మూడు రోజులు జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో తలపడే ఉమ్మడి కృష్ణా జిల్లా జట్లను మంగళవారం నూజివీడులోని డీఏఆర్ కళాశాల మైదానంలో ఎంపిక చేశామని జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు జీఎస్‌సీ బోస్ తెలిపారు. ఎంపిక పోటీల నుంచి ప్రతిభగల క్రీడాకారులను ఉమ్మడి కృష్ణా జిల్లా జట్లకు ఎంపిక చేశామని పేర్కొన్నారు.

బాలుర జట్టు: కె.జగదీష్, ఎ.మనోభిరామ్, ఆర్.గౌతమ్, జి.రాకేష్ వీరమాధవ్, వి.కీర్తన్ సాయి, కె.ఆకాష్ సాయి, బి.సాయి రోహిత్, వి.తేజ వెంకట స్వరాజ్, కె.మున్నా, టి.ఈశ్వర్ సాయి, ఎస్‌కె రిహాన్, ఎ.ప్రణవ్ రామ్, స్టాండ్ బైస్‌గా కె.డానియేల్ నాష్, కె.యశ్వంత్, ఎం.జశ్వంత్, ఎ.మణికంఠ.

బాలికల జట్టు: బి.కుసుమ, ఆర్.వాహిని, బి.వర్షిణి, ఎం.కావ్యశ్రీ, ఎ.మైథిలి, టి.నాగసుధ, డి.గెనెస్సా, డి.ఇందుప్రియ, జి.జెస్సీ, పి.కామాలిక వెంకట అపర్ణ, ఆర్.మేదిని, ఎన్.సాయి దుర్గాప్రశాంతి, స్టాండ్ బైస్‌గా ఎస్.నాగరాణి, బి.మహేశ్వరి, డి.పావని, పి.విష్ణుప్రియ.

ఆలిండియా సీబీఎస్‌ఈ ఏరోబిక్స్ పోటీలకు అర్హత


క్రీడాకారులతో ప్రిన్సిపల్ సీతారామయ్య, జిమ్నాస్టిక్స్ కోచ్ వై.రామ్మోహన్

విజయవాడ క్రీడలు : మొగల్రాజపురంలోని వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌కు చెందిన పలువురు క్రీడాకారులు ఆలిండియా సీబీఎస్‌ఈ ఏరోబిక్స్ పోటీలకు అర్హత సాధించారని ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య తెలిపారు. ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌లోని భారతీయం పబ్లిక్ స్కూల్‌లో జరిగే ఈ పోటీలకు తమ స్కూల్ నుంచి అండర్-11 బృంద విభాగంలో వి.అనన్య, ఎస్.వర్ధిని, వి.మౌనిక, పి.అనన్య, ఎ.తాత్విక, జి.సాయి వీక్ష, ఎల్.ఆశ్రిత, సోలో బాలికల విభాగంలో వి.మౌనిక, బాలుర విభాగంలో ఎం.హిమేష్, అండర్-14 బృంద విభాగంలో పి.ధనిష, విధి మెహతా, వేదాన్షి మెహతా, కె.శ్రీసరయు, కె.జాహ్నవి, వి.అమూల్య, దీక్షిత, సోలో బాలికల విభాగంలో కె.శ్రీసరయు, బాలుర విభాగంలో ఎల్.శ్రీరామ్‌లు అర్హత సాధించారు. ఈ జట్లకు మేనేజర్లుగా కె.రవి, వీఎస్ఎల్ కనకదుర్గ, కోచ్‌గా ఎస్.ఐశ్వర్య వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.

పల్లె పండగ-పంచాయతీ వారోత్సవాలకు సిద్ధం


సమావేశంలో కలెక్టర్ సృజన తదితరులు

కృష్ణలంక, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పండగ-పంచాయతీ వారోత్సవాలు నిర్వహించేందుకు పూర్తి సంసిద్ధంగా ఉన్నామని కలెక్టర్ సృజన తెలిపారు. మంగళవారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించే పల్లె పండగ-పంచాయతీ వారోత్సవాల నిర్వహణపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృశ్య సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ జి.సృజన, డ్వామా పీడీ సునీత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ సృజన మాట్లాడుతూ జిల్లాలో భూమిపూజ నిర్వహించాల్సిన అన్ని పనులను గుర్తించామని, ఇందుకు సంబంధించి ప్రజాప్రతినిధులకు సమాచారం అందించి షెడ్యూల్ తయారు చేయడం జరిగినట్లు తెలిపారు. ప్రతి పంచాయతీలో సీసీ, బీటీ రోడ్లు గుర్తించిన పనులకు ఒక్కొక్క మండలానికి రూ.5 కోట్లు చొప్పున 16 మండలాలకు రూ.80 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటితో పాటు ఒక్కో మండలానికి 25 చొప్పున 16 మండలాల్లో మొత్తం 400 గోకుల నిర్మాణాలకు రూ.10 కోట్లతో శంకుస్థాపన నిర్వహించి సంక్రాంతి లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. వీటికి అవసరమైన ఇసుక, సిమెంట్ అందుబాటులో ఉందన్నారు.

రైతు బజార్లలో రూ.115లకే పామాయిల్

కృష్ణలంక, న్యూస్‌టుడే: ఈ నెల 9వ తేదీ నుంచి అన్ని రైతు బజార్లలో రూ.115కి పామాయిల్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా తెలిపారు. పౌరసరఫరాల అధికారులు, వ్యాపార సంఘాల ప్రతినిధులతో మంగళవారం ఆమె జిల్లా ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ ధరల స్థితిగుల మేరకు గతంలో బియ్యం, కందిపప్పు తదితర నిత్యావసర సరకులు తక్కువ ధరలకు రైతు బజార్లలో అందుబాటులో ఉంచడం జరిగిందని, ఇదే విధంగా ఇప్పుడు వంట నూనెల ధరలు పెరిగిన నేపథ్యంలో పామాయిల్‌ను తక్కువ ధరకు అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. పౌరసరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల అధికారి పాపారావు, వ్యాపార సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గౌరంగబాబుకు అశ్రునివాళి


భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న గద్దె రామ్మోహన్ తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నేత యలమంచిలి గౌరంగబాబు మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. భారతీనగర్‌లోని గౌరంగబాబు భౌతిక కాయంపై తెదేపా జెండా కప్పి నాయకులు నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్ర నిర్వహించారు. కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, చెన్నుపాటి గాంధీ, ఇతర నాయకులు యాత్రలో కొనసాగించారు.

కాలిబాట అభివృద్ధి చేయరూ..


బందరురోడ్డులో మార్జిన్ ఇలా

విజయవాడ సిటీ : నిత్యం ట్రాఫిక్‌తో రద్దీగా ఉండే బందరు రోడ్డులో రాకపోకలు కొనసాగించాలంటే పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని నెలల కిందట పాదచారుల సౌకర్యార్థం అభివృద్ధి చేద్దామని రహదారి పక్కన మార్జిన్ తవ్వారు. ఏడాది దాటినా ఇంత వరకు నిర్మాణం చేపట్టలేదు. రాకపోకలకు, వాహనాల పార్కింగ్‌కు ఇబ్బందిగా ఉంటోందని కొన్ని చోట్ల దుకాణదారులు పూడ్చారు. కొన్ని చోట్ల మాత్రం వదిలేశారు. వాటిని అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఎవరు అధికారంలో ఉంటే మాకేంటి?

★ నాడు వైకాపా యువనేతతో అంటకాగి.. నేడు తెదేపా పంచన చేరి..

★ అధికారులకు తెలియకుండా శంకుస్థాపన చేసిన నాయకులు

ఆటోనగర్, న్యూస్‌టుడే

ఆటోనగర్‌కు చెందిన కొంతమంది కార్మిక సంఘాల నేతలు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ చెంతన చేరి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నిన్నటి వరకు వైకాపా నేతలతో అంటకాగి నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెదేపాలో తిరుగుతున్నారు. ఎలాంటి హోదా లేకపోయినా కొంతమంది.. అధికారులను అడ్డం పెట్టుకుని చక్రం తిప్పుతున్నారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, ఐలా కమిషనర్లకు తెలియకుండా సుమారు రూ.50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే వరకు బరితెగించారు. తాజాగా మంగళవారం ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె.బాబ్జి తనకు తెలియకుండా ఇంత కథ ఎలా నడిచిందని ఇందుకు సహకరించిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై శాఖాపరమైన విచారణకు ఆదేశించారు.

గత వైకాపా ప్రభుత్వ హయాంలో అరచకాలు, అవినీతిలో భాగస్వాములైన కొంతమంది ఆటోనగర్ వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెదేపాలో తిరుగుతూ పెత్తనం చెలాయిస్తున్నారు. మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర విజయవాడకు చేరుకున్న సమయంలో తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎంపీ కేశినేని శివనాథ్‌లు ఆటోనగర్‌తో పాటు కార్మికుల సమస్యలపై వీరితో ప్రత్యేకంగా సదస్సు నిర్వహించారు. దీనికి అప్పట్లో తూర్పు నియోజకవర్గంలోని ఓ వైకాపా యువ నేత ఆదేశాల మేరకు ఆటోనగర్ నుంచి కార్మికులు, యూనియన్ నేతలు వెళ్లకుండా కొంతమంది అడ్డుపడ్డారు. ఆటోనగర్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసమే లోకేశ్ సదస్సు ఏర్పాటు చేశారని, కార్మికులంతా రావాలని గద్దె రామ్మోహన్, శివనాథ్‌లు సంఘ ప్రతినిధులను కోరినా సదస్సుకు పెద్దగా కార్మికులు రాకుండా వైకాపాకు అనుకూలంగా ఉండే ఆటోనగర్ నేతలు అడ్డుపడ్డారు. ఐలా పాలకవర్గ పదవీ కాలం ముగిసిన ఆ వైకాపా యువనేత అండదండలతో ఆటోనగర్ పనుల్లో అవినీతికి పాల్పడ్డారని కొన్ని కార్మిక సంఘాలు విమర్శిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సదరు నేతలు మళ్లీ తెదేపా గూటికి చేరి ఆటోనగర్‌కు సర్వం తామే అన్నట్లు వ్యవహరిస్తుండడంతో కూటమి ప్రభుత్వం గెలుపునకు కృషి చేసిన కొన్ని కార్మిక సంఘాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నాయి.


ఐలా, ఏపీఐఐసీ అధికారులు లేకుండా పనులు చేపడుతున్న కార్మిక సంఘాల నేతలు

విచారణకు ఆదేశించిన జోనల్ మేనేజర్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆటోనగర్ల అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే కొన్ని నిధులు కేటాయించారు. రోడ్లపై నీరు నిలవకుండా సన్‌లైట్ సెంటర్ వద్ద చప్టా నిర్మించడం, డ్రెయినేజీలు పక్కన పేరుకుపోయిన మట్టి దిబ్బలు తొలగింపు పనులకు సుమారు రూ.50 లక్షలు మంజూరు చేశారు. ఈ పనులకు ఆటోనగర్ నేతలు ఐలా కమిషనర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌కు తెలియకుండానే సోమవారం శంకుస్థాపన చేశారు. ఎలాంటి అర్హత లేకుండా ప్రభుత్వ అధికారులు లేకుండా శంకుస్థాపన ఎలా చేస్తారంటూ పలు కార్మిక సంఘాల నాయకులు జోనల్ మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఐలా అధికారులను పిలిచి ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి టెండర్లు ఎప్పుడు పిలిచారు? ఏ పత్రికలో ప్రకటన ఇచ్చారు? పనులు ఎవరికి టెండర్లు మంజూరు చేశారు? తనకు సమాచారం ఇవ్వకుండా ఎందుకు శంకుస్థాపన చేశారు? వాళ్లు శంకుస్థాపన చేస్తుంటే ఐలా అధికారులు ఎందుకు స్పందించ లేదు? తదితర అంశాలపై విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో టెండర్లలో జరిగిన అవకతవకల్లో తమపాత్ర బయటపడుతుందేమోనని తప్పు చేసిన అధికారులు వణుకుతున్నారు.


పుష్పాలంకరణలో స్వామి వారు

దాసాంజనేయ స్వామికి పంచామృతాభిషేకం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: కె.కంచ్రికలోని దాసాంజనేయస్వామికి మంగళవారం పంచామృతాభిషేకం నిర్వహించారు. తమలపాకులు, సింధూరంతో అర్చనలు చేశారు. అనంతరం పుష్పాలు, నూతన వస్త్రాలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

చిన్నారులకు చేయూత

మున్నలూరు(కంచికచర్ల): తండ్రిని కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సహాయం అందించి అందరికీ ఆదర్శంగా నిలిచారు ఆ గ్రామస్థులు. మున్నలూరు గ్రామానికి చెందిన తిరందాసు రామకృష్ణ గత నెలలో మృతి చెందాడు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె. వారి ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో గ్రామస్థులు 'మున్నలూరు విలేజ్ వెల్ఫేర్ ట్రస్టు' ఆధ్వర్యంలో పిల్లలిద్దరికీ రూ.25 వేల చొప్పున బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ పత్రాలను మంగళవారం వారికి అందజేశారు. ట్రస్టు సభ్యులకు రామకృష్ణ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.


డిపాజిట్ బాండ్లు అందజేస్తున్న గ్రామస్థులు

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం

• మండలంలోని లింగాలపాడు ఓసీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం మీకుతోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి సీతారామిరెడ్డికి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన కార్మికులతో ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేయించారు.

• మండలంలోని పల్లగిరి ఎస్సీ కాలనీలో డ్రెయిన్లు పూడిక తీయించాలని స్థానికులు గ్రామ సచివాలయ కార్యదర్శి సీహెచ్. బాలకృష్ణ దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన ఆయన పారిశుద్ధ్య కార్మికులను పంపి కాలువల్లో పూడిక తీయించారు.

• మండలంలోని చెర్వుకొమ్ముపాలెం ఎస్సీకాలనీలో డ్రెయిన్లలో పూడిక తీయించాలని స్థానికులు పంచాయతీ కార్యదర్శి జనార్దన కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పారిశుద్ధ్య కార్మికులను పంపి డ్రెయిన్లలో పూడిక తీయించారు.

\- న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

వరద బాధితులకు బియ్యం పంపిణీ

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బూదవాడ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వరద బాధితులకు మండల విద్యాశాఖ అధికారి ఎల్.చిట్టిబాబు ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేశారు. మండలంలోని ప్రధానోపాధ్యాయులు సహాయంతో విద్యార్థులు సేకరించారు. 24 కుటుంబాలకు పంపిణీ చేశారు. విద్యార్థులను చిట్టిబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.శివరాం నాయక్, సుబ్రహ్మణ్యం, నేలవల్లి రమేష్ బాబు, పుల్లయ్య, సుధాకర్, వెంకటేశ్వర్లు, రాంబాబు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్య అందేనా?

మూడేళ్లుగా ఎదురుచూపులే..

కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

నందిగామ, న్యూస్‌టుడే

నందిగామలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు మూడేళ్లుగా ముడిపడట్లేదు. గత వైకాపా ప్రభుత్వంలో మంజూరైందని వెంటనే తరగతులు ప్రారంభిస్తారని అప్పటి ఎమ్మెల్యే జగన్మోహనరావు, ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్‌లు ఆర్భాటంగా ప్రకటించారు. ఇదే విషయాన్ని సార్వత్రిక ఎన్నికల సమయంలోను ప్రచారం చేసుకున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో నందిగామ, నూజివీడులో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు కేంద్రానికి పంపించారు. తాత్కాలికంగా తరగతులు ప్రారంభించేందుకు ప్రాంగణాలను సిద్ధం చేశారు. కాని ఫలితం లేకపోయింది. ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉండటంతో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు పరిస్థితులు అనుకూలంగా ఉంటాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

✤ మూడేళ్ల కిందట స్థానిక మధిర రోడ్డులోని కమ్యూనిటీ మహిళా పాలిటెక్నిక్ భవనంలో కేంద్రీయ విద్యాలయం తాత్కాలికంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మూతపడిన భవనం ఆధునికీకరణకు స్థానిక పురపాలక సంఘం నుంచి రూ. 75 లక్షలు ఖర్చు చేశారు. చేసిన గుత్తేదారుకు బిల్లులు ఇవ్వలేదు. శాశ్వత భవన నిర్మాణాన్ని టిడ్కో గృహాల వద్ద ఉన్న ఐదు ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ స్థలం మెరక చేసేందుకు పురపాలక సంఘం నుంచి మరో రూ. 50 లక్షలు వెచ్చించారు. ప్రస్తుతం ప్రతిపాదిత భవనం వద్ద పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. సామగ్రి దెబ్బతింటుంది. వీటిని కేంద్రీయ విద్యాలయం అధికారులు పరిశీలించి వెళ్లారు. కేంద్రప్రభుత్వం వద్దకు ప్రతిపాదనలు వెళ్లాయి. అనంతరం కేంద్ర అధికారుల బృందం పరిశీలించి నివేదికను సమర్పించింది. కాని మంజూరుకు నోచుకోలేదు.


ప్రతిపాదిత భవనం

గ్రామీణ విద్యార్థులకు వరం

నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో కేంద్రీయ విద్యాలయం కోసం తల్లిదండ్రులు ఆశగా ఎదురుచూస్తున్నారు. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుంది. తక్కువ ఖర్చులో ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్య అందించే కేంద్రీయ విద్యాలయం వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఏర్పాటుకు ఎంపీ శివనాథ్ ప్రయత్నాలు

స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరిక మేరకు నందిగామలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంపై ఇటీవల సంబంధిత శాఖ మంత్రిని దిల్లీలో కలిసి నందిగామ, నూజివీడుల్లో విద్యాలయం వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై ఎంపీ, ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు

నందిగామ గ్రామీణం: భూసార పరీక్షల ఆధారంగా పంటలకు ఎరువులు వాడాలని విజయవాడ వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకురాలు పి.మోనీషా సూచించారు. మంగళవారం పాతకంచల, ఐతవరం గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. మిశ్రమ ఎరువులను తగ్గించుకుని యూరియా, పొటాష్‌ను దశలవారీగా వాడాలని చెప్పారు. ఏడీఏ ఐకే శ్రీనివాస్ మాట్లాడుతూ.. పంటలను ఈకేవైసీ చేయించుకోవాలని అన్నారు. ఉద్యాన అధికారి నీలిమ కూరగాయల తోటల్లో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు వివరించారు. మండల వ్యవసాయాధికారి ఎస్ఎన్ఐ ఖాసిం, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు నిషేధం: ఛైర్మన్ రాఘవేంద్ర

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణ పరిశుభ్రత, సౌందర్యాన్ని కాపాడేందుకు ఫ్లెక్సీలను, పోస్టర్లను పూర్తిగా నివారించాలని మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాలుష్య కారకాలను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణ సూచించారన్నారు. జగ్గయ్యపేటలో కూడా పురపాలక సంఘం తరుపున వాటిని నిషేధించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాజకీయ పార్టీలు, ఇతర సంస్థలు స్వచ్ఛందంగా దీన్ని అమలు చేయాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య కూడా దీనిపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇప్పటి నుంచి వాటికి అనుమతులు ఉండవని, అతిక్రమిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. ఈనెల 13 లోపు మున్సిపల్ పరిధిలో ఏదైనా ఫ్లెక్సీలు, బ్యానర్లు, హోర్డింగులు ఉంటే స్వచ్ఛందంగా తొలగించాలని, 14 తర్వాత పురపాలక సంఘం తరుపున వాటిని తొలగిస్తామని తెలిపారు.

శ్రీగురుధామ్ ధర్మక్షేత్రానికి పాదయాత్ర

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: బలుసుపాడు గ్రామంలోని శ్రీగురుధామ్ ధర్మక్షేత్రానికి ఈనెల 9న పాదయాత్రగా వెళ్లాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, వారి భార్య అమ్మాజీలు సంకల్పించారు. పట్టణంలోని విఘ్నేశ్వర స్వామి ఆలయం నుంచి సామూహికంగా పాదయాత్రను ప్రారంభించి శ్రీగురుధామ్ క్షేత్రంలో శివశ్రీ గెంటేల వెంకటరమణ, వసంతలక్ష్మి గురు దంపతులను సత్కారించాలని నిర్ణయించారు. శ్రీగురుధామ్‌లో ప్రతిష్ఠించిన దుర్గామాత శరన్నవరాత్రుల్లో భాగంగా జరిగే పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ పాదయాత్రలో ఆత్మీయులందరూ పాల్గొనాలని కోరారు.

తాగునీటి పథకానికి శాశ్వత పనులు చేపడతాం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మునేరు వరదకు దెబ్బతిన్న తాగునీటి పైపులైన్‌కు కేంద్రప్రభుత్వ జల్‌జీవన్ మిషన్ నిధులతో శాశ్వత పనులు చేపడతామని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు. పెనుగంచిప్రోలు వద్ద మునేరులో పైపులైన్‌కు జరుగుతున్న మరమ్మతు పనులను మంగళవారం పరిశీలించారు. పనుల వివరాలను సర్పంచి వేల్పుల పద్మకుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌కుమార్, నాయకులు జిల్లేపల్లి సుధీర్‌బాబు, కాకాని శ్రీనివాసరావు, కొలిపాక బ్రహ్మం, నల్లపనేని కొండ, ఆజాద్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.


మునేరులో పైపులైన్ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య, పక్కన సర్పంచి పద్మకుమారి

రాకపోకలకు కష్టమే..

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక ఎక్సైజ్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉండటంతో దరఖాస్తుదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కార్యాలయంలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్న తరుణంలో ఆశావాహులు తరలి వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ రోడ్డులో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక పాత బైపాస్ రోడ్డు నుంచి కార్యాలయానికి వెళ్లే మట్టి రోడ్డుపై భారీగా గుంతలు పడ్డాయి. వీటిల్లో నీరు నిలిచి పోవడంతో కార్లు, ద్విచక్రవాహనాలు వెళ్లడానికి వీలు కావట్లేదు. దీంతో కార్యాలయానికి వచ్చే జనం తమ వాహనాలను పాత బైపాస్ రోడ్డు పక్కన ఆపేసి వెళ్తున్నారు. మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసేందుకు జనం వస్తున్నా అధికారులు కనీసం రోడ్డు గుంతలు పూడ్చక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.


ఎక్సైజ్ కార్యాలయ రోడ్డు ఇలా..

సరఫరా పునరుద్ధరణ

ఈనాడు కథనానికి స్పందన

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో మంగళవారం తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. గత నెలలో మునేరుకు వచ్చిన భారీ వరదకు మునేరులో ఉన్న పైపులైన్ దెబ్బతిన్నడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నా అవి సరిపోక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వారి సమస్యపై ఈ నెల ఒకటిన 'ఈనాడు'లో 'పగిలిన పైపులు.. తాగునీటి వెతలు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఏటిలో వరద కొనసాగుతున్నా మరమ్మతులు పూర్తి చేశారు. అనంతరం సర్పంచి వేల్పుల పద్మకుమారి తాగునీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఐస్ ఫ్యాక్టరీలో విద్యుదాఘాతం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలుకు చెందిన తెదేపా నాయకుడు దేవరశెట్టి రాంబాబుకు చెందిన ఐస్ ఫ్యాక్టరీలో మంగళవారం తెల్లవారుజామున విద్యుదాఘాతం చోటుచేసుకుంది. అందరూ నిద్రలో ఉండగా ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కుటుంబ సభ్యులు గమనించి మంటను అదుపు చేసే లోపు ఐస్ ఫ్యాక్టరీలోని యంత్రాలు, పరికరాలు, మూడు ఆటోలు, ఐస్ విక్రయ వాహనాలు కాలిపోయాయి. అనంతరం అగ్నిమాపక శకటం వచ్చి మంటలను అదుపు చేసింది. మంటల్లో వస్త్ర దుకాణంలో సరకు సైతం కాలిపోయిందని దేవరశెట్టి రాంబాబు వాపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పెనుగంచిప్రోలు వచ్చి పరిశీలించారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడి నష్టం అంచనా వేయాలని కోరారు. విషయాన్ని పార్టీ కేంద్ర కార్యాలయం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

డొక్కా సీతమ్మ జయంతి

నందిగామ: నందిగామలో డొక్కా సీతమ్మ జయంతి నిర్వహించారు. స్థానిక గాంధీసెంటర్‌లో మండల ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్‌ల ఆధ్వర్యంలో ప్రతినిధులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు చవట నాగేశ్వరరావు, కార్యదర్శి పబ్బతి సీతారామగుప్తా, కోశాధికారి మహంకాళి శేఖర్, వాసవీ క్లబ్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్, డి.నాగేశ్వరరావు, కె.ఆంజనేయులు, వాణిజ్య మండలి అధ్యక్షుడు వై.రామకృష్ణ, కౌన్సిలర్ ఎం.అమరయ్య తదితరులు పాల్గొన్నారు.


భోజనాలు వడ్డిస్తున్న ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ ప్రతినిధులు


నందిగామ శివాలయంలో..


శ్రీపురంలో..


పాతకంచలలో రూ.2.5 లక్షలతో..


చందర్లపాడు: రామన్నపేటలో..


మాగల్లులో..


గొట్టుముక్కలలో..

శ్రీమహాలక్ష్మి నమోస్తుతే...

న్యూస్‌టుడే బృందం: దసరా ఉత్సవాల్లో భాగంగా దేవీ శరన్నవరాత్రుల్లో మంగళవారం అమ్మవార్లు మహాలక్ష్మిగా దర్శనమిచ్చారు. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల పరిధిలోని దేవాలయాల్లో భక్తులు ఘనంగా పూజలు చేస్తున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలు చేశారు. పెనుగంచిప్రోలు మండలంలోని మక్కపేటలోని అమ్మవారిని రూ. 8 లక్షల నగదుతో అలంకరించి పూజలు చేశారు. నందిగామ మండలంలోని పాతకంచలలో అమ్మవారిని రూ.2.50 లక్షలతో మహాలక్ష్మిగా అలంకరించారు. కొన్ని చోట్ల బాలికలు, యువతులు, మహిళలు బతుకమ్మ ఆడుతూ పూజలు చేశారు.


పెనుగంచిప్రోలులో బతుకమ్మ ఆడుతూ..


నందిగామ గ్రామీణం: పెద్దవరంలో రూ.1.5 లక్షలతో..



జగ్గయ్యపేట: దుర్గాపురంలో..


జగ్గయ్యపేట: రూ.లక్ష నగదుతో అలంకరణలో..


ముక్త్యాల గ్రామంలో..


పెనుగంచిప్రోలు: మక్కపేటలో..


నవాబుపేటలో..


కంచికచర్ల: పరిటాలలో

తరలిస్తున్నా కినుకే


కన్నెవీడు వద్ద మునేరులో ట్రాక్టర్‌కు ఇసుక లోడింగ్ చేస్తూ..

పెనుగంచిప్రోలు, వత్సవాయి, న్యూస్‌టుడే

మునేరు నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. వత్సవాయి మండలం పోలంపల్లి నుంచి పెనుగంచిప్రోలు మండలం శనగపాడు వరకు మునేరులో ఇసుక రవాణా చేస్తున్నారు. కొందరు నిర్మానుష్య ప్రాంతాల్లో ఇసుక నిల్వలు ఏర్పాటు అక్కడి నుంచి లారీల్లో హైదరాబాద్‌కు ఎగుమతి చేస్తున్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ప్రకటించినప్పటికీ లబ్ధిదారులకు అందుబాటులో డంపింగ్ యార్డులు లేకపోవడం అక్రమ వ్యాపారులకు వరంగా మారింది.

మునేరు నుంచి

కొందరు పోలీసు, రెవెన్యూ అధికారుల అండదండలతో ఇసుక వ్యాపారానికి తెరలేపారు. పెనుగంచిప్రోలు మండలంలోని శనగపాడు క్వారీ నుంచి పెద్దఎత్తున అక్రమ రవాణా చేస్తున్నారు. మునేరులో నేరుగా జేసీబీలు దింపి ట్రాక్టర్ల సాయంతో బయట భారీగా డంపింగ్ చేస్తున్నారు. తోటచర్ల గ్రామ సమీపంలో పలు చోట్ల ఇసుక డంపింగ్‌లు ఏర్పాటు చేసి హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున రవాణా జరుగుతున్నా పోలీసులు, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అప్పుడప్పుడు నామమాత్రంగా ఒకటి రెండు కేసులు నమోదు చేస్తు మిన్నకుండిపోయారు. రెండు రోజుల కిందట నందిగామ పోలీసులు అర్ధరాత్రి దాడి చేసి రెండు లారీలు, కార్లు, టిప్పర్లు పట్టుకున్న విషయం తెలిసిందే.

✤ గుమ్మడిదుర్రు వద్ద నుంచి ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఇష్టానుసారంగా జరుగుతున్న ఇసుక రవాణా వల్ల రహదారుల వెంట ఉన్న సాగునీటి పైపులు దెబ్బతింటున్నాయని స్థానిక రైతులు గగ్గోలు పెడుతున్నారు. మునేరుకు ఇటీవల వచ్చిన వరదకు ఏటిఒడ్డున ఉన్న మామిడితోటల్లోకి పెద్దఎత్తున ఇసుక మేటలు చేరాయి. ఆ గ్రామానికి చెందిన బంకా దావీదు అనే రైతు బెదిరించి అతని పొలంలో ఉన్న ఇసుకను సైతం అతని అనుమతి లేకుండా అక్రమార్కులు తరలిస్తుంటే రైతు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

✦ కన్నెత్తిచూడని అధికారులు


గుమ్మడిదుర్రు వద్ద మామిడితోటలో నిల్వలు

ఎస్సీల భూముల్లో..

వత్సవాయి మండలం కన్నెవీడులో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. స్థానిక ఎస్సీలకు ఫీల్డు లేబర్ సొసైటీ పేరుతో గతంలో ప్రభుత్వం 56 ఎకరాల భూమిని కేటాయించింది. వాటిల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల మునేరుకు వచ్చిన వరదకు ఆ భూమిలో ఇసుక మేటలు ఏర్పడ్డాయి. అక్రమార్కులు ఆ భూముల్లో పెద్దఎత్తున అక్రమ ఇసుక రవాణాకు తెరలేపారు.


పనులు పర్యవేక్షిస్తున్న తెదేపా నాయకుడు మధుసూదనరావు

సొంత నిధులతో గండ్లు పూడ్చివేత

పెద్దాపురం(వీరులపాడు), న్యూస్‌టుడే : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఏనుగు గడ్డ వాగుకు వరద నీరు భారీగా రావడంతో స్థానిక రైతులు పొలాలకు వెళ్లే డొంక దారి అనేక చోట్ల కోతకు గురై గండ్లు ఏర్పడ్డాయి. దీనితో రైతుల రాకపోకకు తీవ్ర ఇబ్బందిగా మారింది. సమస్య తెలుసుకున్న తెదేపా సీనియర్ నాయకుడు దాములూరి మధుసూధనరావు మంగళవారం సొంత నిధులతో గండ్లు పూడ్పించారు. రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

మద్యం దుకాణాలకు పోటాపోటీగా..

సరిహద్దు మండలాల్లో భారీగా దరఖాస్తులు

నందిగామ, న్యూస్‌టుడే: లాటరీలో మద్యం దుకాణాలను ఎలాగైనా దక్కించుకోవటడాకి భారీగా దరఖాస్తులు చేస్తున్నారు. తెలంగాణా సరిహద్దులో ఉన్న నందిగామ, వీరులపాడు, పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలాల్లో దుకాణాలకు ఎక్కువగా దరఖాస్తులు చేస్తున్నారు. కొందరు తెలంగాణకు చెందిన ఆశావాహులు వస్తున్నారు. నందిగామ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నందిగామ, పెనుగంచిప్రోలు, చందర్లపాడు మండలాల్లోని 16 దుకాణాలకు మంగళవారం నాటికి 400 దరఖాస్తులు వచ్చాయని సీఐ బంగారు రాజు తెలిపారు. వీటిల్లో పెనుగంచిప్రోలు మండలంలోని ఐదు దుకాణాలకు, నందిగామ గ్రామీణ మండలంలోని రెండు దుకాణాలకు ఆశావాహులు ఎక్కువగా దరఖాస్తు చేస్తున్నారు. పెనుగంచిప్రోలులో ప్రముఖ దేవాలయం ఉండడంతో అమ్మకాలకు గిరాకీ ఉంటుందని ఎక్కువ మంది ముందుకొస్తున్నారు. కంచికచర్ల ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో ఏడు దుకాణాలకు 85 దరఖాస్తులు వచ్చాయి. వీరులపాడు మండలంలోని రెండు దుకాణాలకే 60 దరఖాస్తులు రావడం గమనార్హం. కంచికచర్ల పట్టణంలో ఐదు దుకాణాలకు 25, వత్సవాయి మండలంలోని రెండు దుకాణాలకు భారీగా వస్తున్నాయి. ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండడం, ఆదాయ పన్ను వివరాలు ఇవ్వాల్సిన అవసరం లేదు. స్వయంగా మహిళలే వచ్చి నందిగామలోని కార్యాలయం దరఖాస్తులు ఇస్తున్నారు. దీంతో కార్యాలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బుధవారం ఆఖరి రోజు భారీగా వస్తాయని అధికారులు భావిస్తున్నారు.


దరఖాస్తులు పరిశీలిస్తున్న ఎక్సైజ్ సీఐ బంగారు రాజు

మురుగు నీటిలో విలేజ్ క్లినిక్ భవనం

మాగల్లు(నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే

మండలంలోని మాగల్లు గ్రామంలో విలేజ్ క్లినిక్ భవనం చుట్టూ మురుగు, వర్షం నీరు నిలిచి రోగులు వెళ్లడానికి వీలు పడడం లేదు. ఎస్సీకాలనీ వద్ద ఆర్అండ్‌బీ రహదారి పక్కనే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ముందు గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.18.50 లక్షలతో ఈ భవనం నిర్మించి ప్రారంభించారు. భవనం చుట్టూ స్థలాన్ని గ్రావెల్‌తో ఎత్తు పెంచి ప్రహరీ నిర్మిస్తే సౌకర్యంగా ఉంటుందని పలువురు రోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



అక్రమ మద్యం స్వాధీనం

మోగులూరు(కంచికచర్ల): అక్రమంగా తెలంగాణ మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బోనగిరి రాజు తెలిపారు. మోగులూరు గ్రామానికి చెందిన బొల్లెపోగు యోనా సీసాలతో గ్రామంలోకి వెళుతుండగా అతని వద్ద నుంచి 15 మద్యం స్వాధీనం చేసుకున్నామని, నిందితుడిపై కేసు నమోదు చేశామన్నారు.

అత్యాచారానికి పాల్పడిన యువకుడి అరెస్టు

పట్నంబజారు: తాను పోలీసు అని నమ్మబలికి విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డ యువకుడ్ని మంగళవారం కొత్తపేట పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం లాలాపేట పోలీసుస్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో తూర్పు విభాగపు డీఎస్పీ అబ్దుల్ అజీజ్ వివరాలు వెల్లడించారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన విద్యార్థిని గుంటూరు నగరంలోని ఒక కాలేజీలో చదువుతోంది. ఈనెల 4వ తేదీ తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఆ విద్యార్థిని, తన స్నేహితునితో కలిసి ద్విచక్రవాహనంపై కాఫీ తాగేందుకు బస్టాండు సెంటర్‌కు వచ్చి వెళుతుండగా.. గుర్తుతెలియని యువకుడు నంబరు ప్లేటు లేని ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమెను బెదిరించి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. కొత్తపేట పోలీసులకు కేసు దర్యాప్తు చేపట్టారు. బస్టాండు పరిసర ప్రాంతాల్లోని సీసీకెమెరాలను పరిశీలించి సంఘటనకు పాల్పడింది చేబ్రోలు మండలం వేజండ్లకు చెందిన పోతినేని గోపీగా గుర్తించారు. మంగళవారం అతన్ని అరెస్టు చేశారు. గోపీపై గతంలో గొలుసు, ద్విచక్రవాహనాల దొంగతనాలు వాటి మొత్తం 23 కేసులు ఉన్నట్లు డీఎస్పీ వెల్లడించారు. పలు కేసుల్లో జైలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన కొత్తపేట సి.ఐ. వీరయ్య, ఎస్.ఐ.రమేష్, హెడ్ కానిస్టేబుళ్లు యం. కోటేశ్వరరావు, కె.కోటేశ్వరరావులను జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అభినందించారు.

కారు బోల్తా.. ఇద్దరికి గాయాలు

పెనుగంచిప్రోలు: జాతీయ రహదారిపై కారు అదుపు తప్పి పల్టీ కొట్టిన ఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. నందిగామ మండలం మాగల్లు హైస్కూల్ ఉపాధ్యాయిని అపర్ణ, అల్లూరి దీప్తి కలిసి మంగళవారం జగ్గయ్యపేట మండలం గండ్రాయి నుంచి నందిగామకు వస్తున్నారు. ఈక్రమంలో తోటచర్ల వద్దకు రాగానే కారు అదుపు తప్పి విభాగినిని ఢీకొని పల్టీ కొట్టింది. ప్రమాదంలో వారిద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు వచ్చి రోడ్డుపై ఉన్న కారు పక్కకు పెట్టించి, వారిని నందిగామ పంపారు.

రేషన్ బియ్యం పట్టివేత

కల్లూరు: అక్రమంగా తరలుతున్న 50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కల్లూరు ఎస్ఐ షాకీర్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జయంతి గ్రామానికి చెందిన రామారావు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం నుంచి ఓ వ్యానులో 50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కాకినాడ పోర్టుకు తరలిస్తున్నాడు. కల్లూరు పట్టణం ఎన్నెస్పీ క్రాస్‌రోడ్డు వద్ద తనిఖీల్లో పోలీసులు వీటిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులకు అప్పగించారు. వ్యాను డ్రైవర్ గోపాలకృష్ణ, వాహనంలో ఉన్న నరసింహారెడ్డి, రామారావుపై కేసు నమోదు చేశారు.

☛ రామారావుపై 6ఏ కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లయ్ డీటీ సత్యనారాయణ తెలిపారు.

విజయవాడ పశ్చిమ

రాష్ట్రాభివృద్ధికి అమ్మ ఆశీస్సులు ఉండాలి


పట్టాభిరామ్ దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ ఈవో రామారావు

చిట్టినగర్: రాష్ట్రం మంచి భవిష్యత్తు దిశగా అడుగులు వేసేందుకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్టు తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాల్లో మహాలక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారిని ఆయన కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఆశీర్వచనం అనంతరం ఆలయ ఈవో అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు తరలి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం సఫలీకృతమైందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి, సంక్షేమానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా నిర్విఘ్నంగా సాగేందుకు అమ్మ దుర్గమ్మ అండదండలు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

దుర్గమ్మ సేవలో ప్రముఖులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాల్లో 6వ రోజున మహాలక్ష్మీదేవి అలంకారంలో కొలువైన ఆ జగన్మాతను రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించి అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటం, ప్రసాదం అందించారు. ఏర్పాట్లపై మంత్రి ఆరా తీసి పలు సూచనలు చేశారు. ● దేవీశరన్నవరాత్రుల మహోత్సవాల్లో మహాలక్ష్మీదేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను సినీనటి హేమ మంగళవారం దర్శించుకున్నారు.


మంత్రి సత్యప్రసాద్‌కు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఆలయ అధికారులు


అమ్మ సన్నిధిలో సినీనటి హేమ

సొమ్మసిల్లిన భక్తురాలు

చిట్టినగర్: నగరానికి చెందిన వెంకటత్నం అనే మహిళ అమ్మవారి దర్శనానికి వచ్చి రూ.500ల క్యూలైన్లో చిన రాజగోపురం సమీపంలో సొమ్మసిల్లి కళ్లు తిరిగి పడిపోయింది. వెంటనే అక్కడే ఉన్న వైద్యులు ఆమెకు వైద్యం అందించారు. ఏమీ తినకుండా రావడం, క్యూలైను ఎంతకీ కదలక పోవడంతో ఆమె నీరసించి పడిపోయినట్టు చెబుతున్నారు.


అస్వస్థతకు గురైన మహిళ

అమ్మకు ప్రీతి.. భక్తులకు పుణ్యప్రాప్తి

కుంకుమార్చనలో తరిస్తున్న భక్త జనం

చిట్టినగర్, న్యూస్‌టుడే

దుర్గమ్మకు కుంకుమార్చన ఎంతో ప్రీతికరం. ఈ పూజలో పాల్గొనేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తారు. కుంకుమతో అమ్మవారిని పూజిస్తే మహిళలకు సౌభాగ్యం, పురుషులకు ఆయుర్దాయం, సంతాన ప్రాప్తి, వంశవృద్ధి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. దసరా ఉత్సవాలలో అమ్మ సన్నిధిలో కుంకుమ పూజలో పాల్గొన్న దంపతులు తమ అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో ఇలా పంచుకున్నారు.


పూజలో పాల్గొన్న భక్తులు



అమ్మ దయ వల్లే..

మేము మచిలీపట్నంలో ఉంటున్నాం. ప్రతి ఏటా దసరా ఉత్సవాల్లో తప్పకుండా ఏదో ఒక రోజున కుంకుమ పూజలో పాల్గొంటాం. ఇప్పటికి 15 ఏళ్లుగా ఈ పూజలో తరిస్తున్నాం. ఎల్లప్పుడు అమ్మ మావెంటే ఉంటుంది. - జి.వెంకటసురేష్ దంపతులు, మచిలీపట్నం

అన్నీ తానై నడిపిస్తోంది



అమ్మకు కుంకుమ పూజ ప్రీతికరం. అందుకే మూడేళ్లగా దసరాలో ఇంద్రకీలాద్రిపైకి వచ్చి కుంకుమ పూజలో పాల్గొంటున్నాం. ఏడాది పొడవునా ఎలాంటి కష్టనష్టాలు లేకుండా అమ్మ మమ్మల్ని అన్నీతానై నడిపిస్తోంది.
-ఆర్.శ్రీధర్ దంపతులు, సూర్యారావుపేట

25 ఏళ్లుగా పాల్గొంటున్నాం..



అమ్మవారు మా ఇలవేల్పు. ఇప్పటికి 25 ఏళ్లుగా దేవీశరన్నవరాత్రుల మహోత్సవాలలో కుంకుమ పూజలో పాల్గొంటాం. అమ్మవారు ఇలాంటి చక్కటి అవకాశాన్ని కల్పించటం మా అదృష్టం.
-బి.రవీంద్ర దంపతులు, పటమట

అంతా మా అదృష్టం



అమ్మను పూజిస్తే, ఆమె దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అనేది మా విశ్వాసం. మేము దుర్గమ్మ సేవకులం. ఇప్పటికి 6 ఏళ్లకుపైగా కుంకుమార్చనలో తరిస్తున్నాం. అమ్మవారి ఆశీస్సులతో హాయిగా జీవితం గడుపుతున్నాం. ఇదంతా మా అదృష్టంగా భావిస్తున్నాం. -వై.మోహనరావు దంపతులు, గొల్లపూడి


వినాయకుడి గుడి వద్ద రోడ్డుపై వేచిచున్న జనం


భక్తులను కంపార్ట్‌మెంట్లలోకి పంపుతున్న పోలీసులు


కంపార్ట్‌మెంట్లలో నిరీక్షణ...

కొండపై జ్ఞాన రూపం.. తరలొచ్చిన భక్త లోకం


మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారు బుధవారం సరస్వతీ దేవి అవతారంలో దర్శనమివ్వనున్నారు. ఆ జ్ఞాన స్వరూపిణిని మనసారా దర్శించుకునేందుకు భక్త జన కోటి తరలివచ్చారు. భక్తులు వేచి ఉండేందుకు కొండ కింద ఏర్పాటు చేసిన కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో మంగళవారం అర్ధరాత్రి దాటాక వినాయకుడి గుడి వద్ద భక్తులు రోడ్లపై నిరీక్షించారు. - ఈనాడు, అమరావతి

దసరా వేడుక తిలకిద్దాం రారండి

దసరా వేడుకలు ఇంద్రకీలాద్రిపై అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి అమ్మ దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. మంగళవారం అమ్మవారు మహాలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా రాత్రి నగరోత్సవంలో గంగ పుత్రులు, కోలాట ప్రదర్శనలు, మేళతాళాల నడుమ కనులపండువగా సాగింది. కృష్ణమ్మ హారతులు భక్తులను తన్మయత్వంలో ముంచెత్తాయి. - ఈనాడు, అమరావతి


కృష్ణమ్మకు హారతి


మహిళల కోలాటం


చిన్నారి అభినయం

నృత్య ప్రదర్శన


సంతోషిమాతగా చిట్టినగర్ అమ్మవారు


విజయదుర్గా ఆలయంలో..


వీఎంసీకాలనీలో..


కొత్తపేటలో మహాలక్ష్మీదేవిగా గంగానమ్మ


బెజ్జాలమేడ వీధిలో..


దాసాంజనేయ దేవస్థానంలో..


చిట్టినగర్: కుంకుమ పూజలో భక్తులు

భాగ్యములిమ్ము మహాలక్ష్మీ..

చిట్టినగర్, విద్యాధరపురం, న్యూస్‌టుడే: దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలు పశ్చిమ నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులను అనుగ్రహించారు. చిట్టినగర్‌లోని కొత్త అమ్మవారి ఆలయంలో సంతోషిమాతకు ప్రత్యేక పూజలు చేశారు. భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించారు. మల్లేశ్వరస్వామికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన చండీయాగంలో ఉభయ దాతలు పాల్గొన్నారు. ఆలయ ఈవో నటరాజ్ షణ్ముఖం, ప్రధానార్చకులు సుమంత్ శర్మ, అర్చకులు నాగరాజుశర్మ, సాయికృష్ణ శర్మ పాల్గొన్నారు.
★ వన్‌టౌన్ పీఎస్‌లో కనకదుర్గ అమ్మవారికి పోలీసు అధికారులు, సిబ్బంది ఉభయ దాతలుగా పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరెడ్డి, నాగజ్యోతి పాల్గొన్నారు. ★ క్వారీ సెంటరులో కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో కుంకుమ పూజలు చేశారు. సాయంత్రం పంచ హారతులు సమర్పించారు ఆ సమితి సభ్యులు కప్పగంతుల శివకుమార్, ఎన్ కృష్ణా, సిహెచ్ సత్యనారాయణ, ఎస్.ప్రదీప్‌రెడ్డి, కె.తేజ పాల్గొన్నారు.


అబ్దుల్‌ఖాదర్ వీధిలో అమ్మవారు


పాత శివాలయంలో మహాలక్ష్మి అలంకారంలో భ్రమరాంబ


వన్‌టౌన్ పీఎస్‌లో..


క్వారీ సెంటరులో..



పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు


అలరించిన సంప్రదాయ నృత్యం

శ్రీహరినారాయణ సేవలు స్ఫూర్తిదాయకం


విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ట్రస్టు నిర్వాహకులు సత్యనారాయణరావు, ఈశ్వర్, చంద్రశేఖర్

విద్యాధరపురం, న్యూస్‌టుడే: తుమ్మలపల్లి కళా క్షేత్రం వ్యవస్థాపకుడు శ్రీహరినారాయణ 140వ జయంతిని పురస్కరించుకొని తుమ్మపలపల్లి అన్నపూర్ణమ్మ బ్రాహ్మణ విద్యార్థి వసతిగృహ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకార వేతనాలు అందుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు నివాళులర్పించారు. హరినారాయణ సేవలను వక్తలు కొనియాడారు. ఆ స్ఫూర్తితో కార్యక్రమాలు కొనసాగిస్తామని ట్రస్టు ఉపాధ్యక్షుడు ఎం. సత్యనారాయణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యుడు ఈశ్వర్, రాఘవరావు, చలపతిరావు, సాంబశివరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల విధులకు ఆటంకం కలిగించొద్దు


మీడియా ప్రతినిధులతో కలిసి భోజనం చేస్తున్న సీపీ రాజశేఖర్‌బాబు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై మీడియా ప్రతినిధులు, దేవస్థానం ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన పాయింట్ వద్ద సీపీ రాజశేఖర్‌బాబు మంగళవారం భోజనం చేశారు. పోలీసు సిబ్బంది కొందరు విధులకు ఆటంకం కలిగించడాన్ని వ్యతిరేకిస్తూ కొండపై మీడియా పాయింట్ వద్ద విలేకరులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. భద్రతా ఏర్పాట్ల పర్యవేక్షణకు వచ్చిన సీపీ రాజశేఖర్‌బాబు విలేకరుల విధులకు ఆటంకం కల్పించవద్దని క్షేత్రస్థాయి పోలీసు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇస్తామని చెప్పడంతో నిరసన విరమించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో కలిసి భోజనం చేశారు.

ఉరుసు ఉత్సవాలు సమైక్యతకు వేదిక

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కడప అమీన్ పీర్ దర్గాలో నవంబరు 16 నుంచి నిర్వహించే ఉరుసు మహోత్సవాలు హిందూ-ముస్లిం సమైక్యతకు వేదిక కావాలని దర్గా 11వ పీఠాధిపతి మహ్మద్ ఉల్ హుస్సేన్ చిష్తీ ఖాదరి అన్నారు. రాజరాజేశ్వరి పేటలో శిష్యుడు షేక్ ఖాజా ఇంట్లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పీఠాధిపతి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉరుసు ఉత్సవాల్లో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు కేంద్ర మంత్రులను ఆహ్వానించినట్లు ఖాజా తెలిపారు.

'యాప్' పేరుతో ఆదాయానికి గండి

చిట్టినగర్, న్యూస్‌టుడే: 'యాప్' పేరుతో జీరో టికెట్ విధానం తీసుకొచ్చారని, దీంతో అమ్మవారి ఆదాయానికి గండి పడుతుందని దుర్గ గుడి పాలక మండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్టినగర్ సమీపంలోని ఆయన కార్యాలయంలో మంగళవారం మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీశరన్నవరాత్రుల మహోత్సవాలను అడ్డుపెట్టుకుని కూటమి నాయకులు దందా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. జీరో టికెట్ విధానం వీఐపీ పేరుతో వేల సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వస్తూ ఖజానాకు గండి కొడుతున్నారని, అంతేకాక టికెట్లు కొనుగోలు చేసుకుని దర్శనానికి వచ్చే భక్తులకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారని విమర్శించారు.

ఆధ్యాత్మిక వికాసానికి గ్రంథాల తోడ్పాటు


గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తదితరులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: గ్రంథపఠనం జీవన విధానంలో భాగం కావాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఇంద్రకీలాద్రిపై దసరా వేడుకల్లో భాగంగా మీడియా పాయింట్ వద్ద పురాణపండ శ్రీనివాస్ రచించిన 'హరే హరే' గ్రంథాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావాన్ని పెంచేందుకు గ్రంథాలు తోడ్పాడు అందిస్తాయన్నారు. ఉత్సవాల్లో భాగంగా దుర్గామల్లేశ్వర స్వామి వార్ల నగరోత్సవాన్ని మంత్రి ప్రారంభించారు. గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, ఉత్సవాల ప్రత్యేకాధికారి రామచంద్రమోహన్, ఈవో రామారావు, స్థానాచార్య శివప్రసాద శర్మ, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

వరదల సమయంలో చంద్రబాబు కార్యాచరణ దేశానికి ఆదర్శం

కృష్ణలంక, న్యూస్‌టుడే: వరదల సమయంలో చంద్రబాబు కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మాజీ ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్ బుద్ధా వెంకన్న అన్నారు. ఎంజీ రోడ్డులోని ఓ హోటల్ మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు కృషి వల్లే వరదల నుంచి బయటపడినట్లుగా బాధిత ప్రజలే స్వయంగా చెప్పారని, కానీ వీటిని భరించలేకనే వైకాపా నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. వరదలను అడ్డంపెట్టుకుని దోపిడీకి పాల్పడ్డారంటున్న వారి మాటలన్నీ సత్యదూరాలన్నారు. వారికి దమ్ముంటే వరద సహాయంలో అవినీతి విషయంపై బహిరంగంగా చర్చకు రావాలన్నారు. వరదల్లో ప్రజలు అల్లాడుతుంటే ఏసీ గదిలో కూర్చున్న వ్యక్తి జగన్ అని..ఏరోజూ బురదలో అడుగు పెట్టి ప్రజలను కలవని వ్యక్తి జగన్‌గా పేర్కొంటూ అటువంటి వ్యక్తి ప్రజల కోసం మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

విజయవాడ మధ్య



ఉత్సవాలకొస్తే.. చీరలిస్తారు!

నగరంలోని పూజా మందిరాలు, ఆలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మధురానగర్ కొబ్బరితోట వద్ద కనకదుర్గ భక్త బృందం ఆధ్వర్యంలో ఓ వినూత్న కార్యక్రమం చేపట్టారు. డ్రా తీసి మహిళలకు చీరలు బహూకరిస్తున్నారు. 29వ డివిజన్ జనసేన అధ్యక్షుడు కెంబూరి కృష్ణ, భవానీ దంపతులు.. ఇలా మంగళవారం 10 మందికి చీరలు అందజేశారు. – న్యూస్‌టుడే, మధురానగర్

మలుపులో రక్షణ మృగ్యం



పాయకాపురం నుంచి శాంతినగర్ లోకి వెళ్లే మార్గంలో మురుగు కాలువపై దిమ్మెలు లేక ప్రమాదకరంగా మారింది. రోడ్డు వెడల్పునకు సరిపడా దిమ్మెలు లేవు. రాత్రి వేళ ఎవరైనా అంచు వరకు వచ్చి. . మలుపు తిరిగితే ప్రమాదానికి లోనయ్యే అవకాశం ఉంది. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా మురుగు కాలువలో పడిపోతారు. ఎలాంటి ప్రమాదాల జరగక ముందే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, పాయకాపురం (మధురానగర్)



మురుగు జరుగు జరుగు..

పుష్పా హోటల్ సెంటర్ నుంచి సీతారాంపురం కూడలికి వెళ్లే వేముల శ్యామలాదేవి రోడ్డులో యూజీడీ పొంగుతోంది. కస్తూరిబాయిపేట ముత్యాలమ్మ గుడి సెంటర్‌లో.. మురుగు చింది మీద పడుతోంది. ప్రయాణికులు, పాదచారులు అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి, సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కస్తూరిబాయిపేట (సీతారాంపురం)

ఎమ్మెల్యే ఉమాకు సన్మానం



సెంట్రల్ నియోజకవర్గం నుంచి దసరా ఉత్సవ కమిటీ సభ్యులుగా నియమితులైన కటిక కోటేశ్వరరావు, రామరావు, శ్రీనివాసరావులు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావును సన్మానించారు. మంగళవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా సెంట్రల్ కార్యాలయంలో ఉమాకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. నియోజకవర్గం నుంచి తమకు ప్రాధాన్యత కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తెదేపా ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్ (మధురానగర్)

'ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలి'

గాంధీనగర్,న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్‌లోని అన్ని ఎన్‌కౌంటర్లపై న్యాయవిచారణ జరిపించాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలుకా చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విజయవాడ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో ఎక్కువ మంది మరణించడం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు. మృతులు ఎంత మంది ఉన్నారో ఇప్పటికీ ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించలేదని విమర్శించారు. మృతుల్లో చాలా మంది ఆదావాసీలేనని.. వారిలో 13 మంది మహిళలు ఉన్నారని గుర్తు చేశారు. ఆదివాసీలను నిర్మూలించడానికి చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. వివిధ సంఘాల నాయకులు వై.వెంకటేశ్వర్లు, వి.హనుమంతరావు, కె.కృష్ణ, మంజరి లక్ష్మి, రివేరా తదితరులు పాల్గొన్నారు.

23న నర్సింగ్ అసోసియేషన్‌కు ఎన్నికలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: ఏపీ నర్సింగ్ అసోసియేషన్ జిల్లా యూనిట్‌కు ఈ నెల 23న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి ఎ.ధర్మారావు ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ విజయవాడ ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో మంగళవారం నిర్వహించారు. హాస్పిటల్‌లో నోటీస్ బోర్డులో పెట్టడంతో పాటు ఎన్నికలపై హెడ్, స్టాఫ్ నర్సులకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. అసోసియేషన్‌కు ఈ నెల 14న నోటీసు ఇస్తామన్నారు. 16న నామినేషన్ల స్వీకరణ, 17న పరిశీలన, 18న ఉపసంహరణ జరుగుతుందని తెలిపారు.

అమ్మకు ప్రీతి.. భక్తులకు పుణ్యప్రాప్తి

కుంకుమార్చనలో తరిస్తున్న భక్త జనం

చిట్టినగర్, న్యూస్‌టుడే

దుర్గమ్మకు కుంకుమార్చన ఎంతో ప్రీతికరం. ఈ పూజలో పాల్గొనేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తారు. కుంకుమతో అమ్మవారిని పూజిస్తే మహిళలకు సౌభాగ్యం, పురుషులకు ఆయుర్దాయం, సంతాన ప్రాప్తి, వంశవృద్ధి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. దసరా ఉత్సవాలలో అమ్మ సన్నిధిలో కుంకుమ పూజలో పాల్గొన్న దంపతులు తమ అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో ఇలా పంచుకున్నారు.



పూజలో పాల్గొన్న భక్తులు



అమ్మ దయ వల్లే..

మేము మచిలీపట్నంలో ఉంటున్నాం. ప్రతి ఏటా దసరా ఉత్సవాల్లో తప్పకుండా ఏదో ఒక రోజున కుంకుమ పూజలో పాల్గొంటాం. ఇప్పటికి 15 ఏళ్లుగా ఈ పూజలో తరిస్తున్నాం. ఎల్లప్పుడు అమ్మ మావెంటే ఉంటుంది. - జి.వెంకటసురేష్ దంపతులు, మచిలీపట్నం

అన్నీ తానై నడిపిస్తోంది



అమ్మకు కుంకుమ పూజ ప్రీతికరం. అందుకే మూడేళ్లగా దసరాలో ఇంద్రకీలాద్రి పైకి వచ్చి కుంకుమ పూజలో పాల్గొంటున్నాం. ఏడాది పొడవునా ఎలాంటి కష్టనష్టాలు లేకుండా అమ్మ మమ్మల్ని అన్నీతానై నడిపిస్తోంది.
-ఆర్.శ్రీధర్ దంపతులు, సూర్యారావుపేట

25 ఏళ్లుగా పాల్గొంటున్నాం..



అమ్మవారు మా ఇలవేల్పు. ఇప్పటికి 25 ఏళ్లుగా దేవీశరన్నవరాత్రుల మహోత్సవాలలో కుంకుమ పూజలో పాల్గొంటాం. అమ్మవారు ఇలాంటి చక్కటి అవకాశాన్ని కల్పించటం మా అదృష్టం.
-బి.రవీంద్ర దంపతులు, పటమట

అంతా మా అదృష్టం



అమ్మను పూజిస్తే, ఆమె దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అనేది మా విశ్వాసం. మేము దుర్గమ్మ సేవకులం. ఇప్పటికి 6 ఏళ్లకుపైగా కుంకుమార్చనలో తరిస్తున్నాం. అమ్మవారి ఆశీస్సులతో హాయిగా జీవితం గడుపుతున్నాం. ఇదంతా మా అదృష్టంగా భావిస్తున్నాం. -వై.మోహనరావు దంపతులు, గొల్లపూడి

దుర్గమ్మ సేవలో ప్రముఖులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: దేవ శరన్నవరాత్రుల మహోత్సవాలలో 6వ రోజున మహాలక్ష్మీదేవి అలంకారంలో కొలువైన ఆ జగన్మాతను రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించి అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటం, ప్రసాదం అందించారు. ఏర్పాట్లపై మంత్రి ఆరా తీసి పలు సూచనలు చేశారు. రాష్ట్రం మంచి భవిష్యత్తు దిశగా అడుగులు వేసేందుకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. కుటుంబ సమేతంగా మంగళవారం ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. సినీనటి హేమ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



సినీ నటి హేమ



మంత్రి సత్యప్రసాద్‌కు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఆలయ అధికారులు

కొండపై జ్ఞాన రూపం..

తరలొచ్చిన భక్త లోకం



మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారు బుధవారం సరస్వతీ దేవి అవతారంలో దర్శమివ్వనున్నారు. ఆ జ్ఞాన స్వరూపిణిని మనసారా దర్శించుకునేందుకు భక్త జన కోటి తరలివచ్చారు. భక్తులు వేచి ఉండేందుకు కొండ కింద ఏర్పాటు చేసిన కంపార్టుమెంట్లు నిండిపోవడంతో మంగళవారం అర్ధరాత్రి దాటాక వినాయకుడి గుడి వద్ద భక్తులు రోడ్డుపై నిరీక్షించారు.
- ఈనాడు, అమరావతి

పట్టభద్రుల ఓటు నమోదు

అజిత్‌సింగ్‌నగర్ (మధురానగర్), న్యూస్‌టుడే : త్వరలో జరిగే కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల నమోదుకు శ్రీకారం చుట్టారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా సెంట్రల్ కార్యాలయంలో ఓట్ల నమోదు పత్రాలను అందుబాటులో ఉంచారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తనయుడు రవితేజ మంగళవారం ఓటు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులైన వ్యక్తులు ఈ ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. ఉన్నత విద్యావంతుడిని ఎమ్మెల్సీగా ఎన్నుకుని రాష్ట్రాభివృద్ధిలో కీలకభూమిక పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంటా కృష్ణమోహన్, బెజవాడ తిరుపతి, కొడాలి వంశీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పత్రంలో వివరాలు పూరిస్తున్న బొండా రవితేజ

పల్లె పండగ-పంచాయతీ వారోత్సవాలకు సిద్ధం

కృష్ణలంక, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పండగ-పంచాయతీ వారోత్సవాలు నిర్వహించేందుకు పూర్తి సంసిద్ధంగా ఉన్నామని కలెక్టర్ సృజన తెలిపారు. మంగళవారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించే పల్లె పండగ-పంచాయతీ వారోత్సవాల నిర్వహణపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృశ్య సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ జి.సృజన, డ్వామా పీడీ సునీత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ సృజన మాట్లాడుతూ జిల్లాలో భూమిపూజ నిర్వహించాల్సిన అన్ని పనులను గుర్తించామని, ఇందుకు సంబంధించి ప్రజాప్రతినిధులకు సమాచారం అందించి షెడ్యూల్ తయారు చేయడం జరిగినట్లు తెలిపారు. ప్రతి పంచాయతీలో సీసీ, బీటీ రోడ్లు గుర్తించిన పనులకు ఒక్కొక్క మండలానికి రూ.5 కోట్లు చొప్పున 16 మండలాలకు రూ.80 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు.

మహాలక్ష్మి.. భక్తుల కల్పవల్లి

మధురానగర్, సీతారాపురం, సత్యనారాయణపురం, న్యూస్‌టుడే

నగరంలోని దేవాలయాలు, పూజా మండపాల్లో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఆరో రోజున అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ రోజున భక్తిశ్రద్ధలతో పూజిస్తే లక్ష్మీ కటాక్షం, అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఉదయం నుంచి పెద్ద ఎత్తున మహిళలు పూజా కార్యక్రమాల్లో పాల్గొని కుంకుమార్చనలు చేశారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మధురానగర్‌లోని పలు మండపాలను దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్యనగర్, సత్యనారాయణపురం సీతారామ కల్యాణ మండపంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.



గవర్నర్‌పేటలోని కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవస్థానంలో



మధురానగర్ రత్నా గార్డెన్స్‌లో



ఆంధ్రప్రభకాలనీ అన్నపూర్ణాదేవి ఆలయంలో..



నేతాజీకాలనీ: అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే బొండా ఉమా



కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో పూజలు



కస్తూరిబాయిపేట ముత్యాలమ్మ గుడిలో..



కార్మికపురం దుర్గామల్లేశ్వర దాసాంజనేయస్వామి ఆలయంలో..



విశాలాంధ్ర రోడ్డు చలసాని చౌక్‌లో..



సత్యనారాయణపురం నీలకంఠేశ్వరపీఠంలో



శృంగేరీ శారదాపీఠంలో..



దుర్గాపురంలో..



అయోధ్యనగర్‌లో..

చంద్రబాబు కార్యాచరణ దేశానికి ఆదర్శం

కృష్ణలంక, న్యూస్‌టుడే: వరదల సమయంలో చంద్రబాబు కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మాజీ ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్ బుద్ధా వెంకన్న అన్నారు. ఎంజీ రోడ్డులోని ఓ హోటల్ మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు కృషి వల్లే వరదల నుంచి బయటపడినట్లుగా బాధిత ప్రజలే స్వయంగా చెప్పారని, కానీ వీటిని భరించలేకనే వైకాపా నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. వరదలను అడ్డంపెట్టుకుని దోపిడీకి పాల్పడ్డారంటున్న వారి మాటలన్నీ సత్యదూరాలన్నారు. వరద సహాయంలో అవినీతి విషయంపై బహిరంగంగా చర్చకు రావాలన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేయాలన్న వైకాపా కుట్రలను తిప్పి కొడతామని, జగన్ ఇప్పటికైనా మనసు మార్చుకుని ప్రజా సేవ చేయడాన్ని అలవాటు చేసుకోవాల్సిందిగా వెంకన్న హితవు పలికారు.



బుద్ధా వెంకన్న

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

63036 11232

? గాంధీనగర్ సుందరం వీధిలో విద్యుత్తు స్తంభం (నం: 36/192/100) దీపం వెలగడం లేదు. - వి.మురళి

✔ పరిశీలించి ఏర్పాటు చేస్తాం.
- విమల, ఏఈ, వీఎంసీ



? అజిత్‌సింగ్‌నగర్ పీఎన్‌టీ కాలనీ యార్డ్ రోడ్డులో వరదల తర్వాత సైడు కాల్వలో పూడిక తీయలేదు. దుర్వాసనతో పాటు దోమలు వ్యాప్తి చెందుతున్నాయి.
- కె.కార్తిక్, స్థానికుడు

✔ మురుగు నిల్వలేకుండా సమస్య పరిష్కరిస్తాం.
- వి.రామకోటేశ్వరరావు, ఏఎంవోహెచ్, వీఎంసీ




? కొత్త రాజరాజేశ్వరిపేటలో గత మూడు రోజులుగా మంచినీళ్లు రంగుమారి వాసనతో వస్తున్నాయి. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు.
- హారిక, స్థానికురాలు

✔ నమూనాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటాం.
- అరుణ్‌దేవ్ కుమార్, ఏఈ, వీఎంసీ

– న్యూస్‌టుడే, సీతారాంపురం

శ్రీహరినారాయణ సేవలు స్ఫూర్తిదాయకం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: తుమ్మలపల్లి కళా క్షేత్రం వ్యవస్థాపకుడు శ్రీహరినారాయణ 140వ జయంతిని పురస్కరించుకొని తుమ్మలపల్లి అన్నపూర్ణమ్మ బ్రాహ్మణ విద్యార్థి వసతిగృహ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకార వేతనాలు అందుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు నివాళులర్పించారు. హరినారాయణ సేవలను వక్తలు కొనియాడారు. ఆ స్ఫూర్తితో కార్యక్రమాలు కొనసాగిస్తామని ట్రస్టు ఉపాధ్యక్షుడు ఎం. సత్యనారాయణరావు తెలిపారు. ట్రస్టు సభ్యుడు ఈశ్వర్, రాఘవరావు, చలపతిరావు, సాంబశివరావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ట్రస్టు నిర్వాహకులు

రైఫిల్ షూటింగ్ జట్ల ఎంపిక పోటీలు



తలపడుతున్న షూటర్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: తాడిగడపలోని ది ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్‌లో మంగళవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఉమ్మడి కృష్ణా జిల్లా అండర్-19 బాలబాలికల రైఫిల్ షూటింగ్ జట్ల ఎంపిక పోటీల్లో పలు ప్రాంతాల నుంచి సుమారు 35 మంది షూటర్లు తలపడ్డారు. అకాడమీ చీఫ్ కోచ్ సుబ్రహ్మణ్యేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన పోటీలో బాలబాలికలకు ఎయిర్ రైఫిల్ పీప్ సైట్, ఎయిర్ రైఫిల్ ఓపెన్ సైట్, ఎయిర్ పిస్టల్ విభాగాల్లో పోటీ పడ్డారని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యనిర్వాహక కార్యదర్శి వి.రవికాంత తెలిపారు. ఎంపిక పోటీలో ప్రతిభగల షూటర్లను జిల్లా జట్టుకు ఎంపికచేసి తుది జట్టును త్వరలో ప్రకటిస్తామని ఆమె చెప్పారు.

డాబా పైనుంచి తమ్ముడిని తోసేశాడు

పాయకాపురం (మధురానగర్): కుటుంబ కలహాల నేపథ్యంలో తమ్ముడిని డాబా పైనుంచి కిందకు తోసేసిన అన్నపై నున్న పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పాయకాపురం పటేల్‌నగర్‌కు చెందిన బత్తుల కిరణ్, అనిల్ కుమార్‌లు అన్నదమ్ములు. అన్న రెండో అంతస్తులో, తమ్ముడు మొదటి అంతస్తులో నివసిస్తున్నారు. వీరిద్దరి మధ్య కుటుంబ కలహాలు ఉన్నాయి. సోమవారం రాత్రి కిరణ్.. తన తమ్ముడిని ఇంటికి పిలిచి గొడవ పెట్టుకున్నాడు. ఈ క్రమంలో పైనుంచి కిందకు తోసేశాడు. అనిల్‌కుమార్‌కు బలమైన గాయాలయ్యాయి. ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతున్నాడు. అతని భార్య కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు నున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జ్ఞాపకశక్తి పోటీలు

దసరా సెలవుల్లో పిల్లలకు ఆటవిడుపుగా రాగూర్ గ్రంథాలయంలో జ్ఞాపకశక్తి పోటీలు నిర్వహించారు. బల్లపై రకరకాల వస్తువులు ఉంచి.. వాటిని చూపించారు. పేర్లను గుర్తు పెట్టుకుని.. తర్వాత చెప్పేలా పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు.
- న్యూస్‌టుడే, గవర్నర్‌పేట



రైతుబజార్లలో రూ.115లకే పామాయిల్

కృష్ణలంక, న్యూస్‌టుడే: ఈ నెల 9వ తేదీ నుంచి అన్ని రైతు బజార్లలో రూ.115కి పామాయిల్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా తెలిపారు. పౌరసరఫరాల అధికారులు, వ్యాపార సంఘాల ప్రతినిధులతో మంగళవారం ఆమె జిల్లా ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ ధరల స్థితిగుల మేరకు గతంలో బియ్యం, కందిపప్పు తదితర నిత్యావసర సరకులు తక్కువ ధరలకు రైతు బజార్లలో అందుబాటులో ఉంచడం జరిగిందని, ఇదే విధంగా ఇప్పుడు వంట నూనెల ధరలు పెరిగిన నేపథ్యంలో పామాయిల్‌ను తక్కువ ధరకు అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. పౌరసరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల అధికారి పాపారావు, వ్యాపార సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో జేసీ నిధిమీనా, అధికారులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు

ఈనాడు సినిమా

రామ్‌చరణ్ - ప్రశాంత్ నీల్ కలయికలో!


రామ్‌చరణ్

రామ్‌చరణ్ సినిమాల విషయంలో వేగం పెంచుతున్నారు. ప్రస్తుతం ఆయన బుచ్చిబాబు దర్శకత్వంలో ఓ సినిమాని పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. దీని తర్వాత సుకుమార్ దర్శకత్వంలో ఓ చిత్రం చేసేందుకు పచ్చజెండా ఊపారు. ఇప్పుడీ జాబితాలో కొత్తగా మరో ప్రాజెక్ట్ చేరినట్లు తెలుస్తోంది. 'కేజీఎఫ్', 'సలార్' విజయాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ఇప్పుడాయనతో చరణ్ ఓ సినిమా చేయనున్నారని సమాచారం. ఇప్పటికే దీనిపై చర్చలు పూర్తయినట్లు తెలిసింది. ఈ ప్రాజెక్ట్‌ను డీవీవీ దానయ్య నిర్మించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ప్రశాంత్ ప్రస్తుతం ఎన్టీఆర్‌తో ఓ సినిమా చేసేందుకు సిద్ధమయ్యారు. దీని తర్వాత 'సలార్ 2', 'కేజీఎఫ్ 3' పూర్తి చేయాల్సి ఉంది. వాటి తర్వాతే రామ్‌చరణ్ ప్రాజెక్ట్ పట్టాలెక్కే అవకాశముంది. ఈలోపు బుచ్చిబాబు, సుకుమార్‌ల సినిమాలు పూర్తి చేయనున్నారు చరణ్.

ఆ రోజు విడుదల పక్కా


అల్లు అర్జున్

బాక్సాఫీస్ తుపాన్‌ని వీక్షించడానికి సిద్ధంగా ఉండాలంటూ ప్రేక్షకులకు పిలుపునిచ్చింది 'పుష్ప 2' బృందం. 'పుష్ప2' మొదటి సగ భాగం ఎడిటింగ్ పూర్తి చేసుకుని లోడ్ అయిపోయిందని, అంచనాల్ని మించి సినిమా ఉంటుందని చిత్రబృందం స్పష్టం చేసింది. చిత్రం డిసెంబరు 6న విడుదల పక్కా అని పునరుద్ఘాటిస్తూ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాల్ని పేర్కొంది. 'పుష్ప' చిత్రానికి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రం 'పుష్ప2'. అల్లు అర్జున్, రష్మిక జంటగా నటించారు. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చివరి దశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా మరోవైపు నిర్మాణానంతర పనుల్ని పూర్తి చేసుకుంటోంది.

ఓ అందమైన ప్రయాణం... విశ్వం


టి.జి.విశ్వప్రసాద్, గోపీచంద్, శ్రీను వైట్ల, కావ్య థాపర్, వేణు దోనేపూడి

"నేను చాలా సినిమాలు చేశా. 'విశ్వం' ప్రయాణం ఎంతో సౌకర్యంగా అనిపించింది. అందుకు కారణం దర్శకుడు శ్రీను వైట్ల. ఆయన కథ చెబుతున్నప్పుడు, సెట్లో నటిస్తున్నప్పుడు బాగా నవ్వుకునేవాళ్లం. ఈ కథలో అంత అద్భుతంగా కామెడీ పండింది. యాక్షన్ కూడా అదే స్థాయిలో ఉంటుంద"ని చెప్పారు గోపీచంద్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'విశ్వం'. కావ్య థాపర్ కథానాయిక. శ్రీనువైట్ల దర్శకుడు. వేణు దోనేపూడి, టి.జి.విశ్వప్రసాద్ నిర్మించారు. దసరా సందర్భంగా ఈ నెల 11న చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించారు. గోపీచంద్ మాట్లాడుతూ "'విశ్వం' శ్రీనువైట్ల మార్క్ సినిమా. ఈ సినిమాతో శ్రీనువైట్ల తన పూర్వ వైభవాన్ని చాటుతారు" అన్నారు. శ్రీనువైట్ల మాట్లాడుతూ "ఈ సినిమా ఓ అందమైన ప్రయాణం. ఈ చిత్రం అందరికీ వినోదాన్ని పంచుతుందని పరిపూర్ణంగా నమ్ముతున్నా" అన్నారు. కార్యక్రమంలో కావ్య థాపర్, టి.జి.విశ్వప్రసాద్, వేణు దోనేపూడి, శ్రీరామ్ ఆదిత్య, మహేశ్, అనీషా అంబ్రోస్, చేతన్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.


సమంత, అలియా భట్


రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి పురస్కారం స్వీకరిస్తున్న మిథున్ చక్రవర్తి


రిషబ్‌శెట్టి


నిత్యామేనన్


మానసి పరేఖ్

సమాజాన్ని మార్చడంలో సినిమాలదీ కీలక పాత్రే!


అభిషేక్ అగర్వాల్


చందూ మొండేటి

- జాతీయ పురస్కారాల ప్రదానోత్సవ వేడుకలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును స్వీకరించిన మిథున్ చక్రవర్తి

"భాష, ప్రాంతంతో సంబంధం లేకుండా సినిమాల్ని రూపొందిస్తోంది భారతీయ సినీరంగం. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద చిత్రపరిశ్రమ మాత్రమే కాదు.. కళారంగంలోనే ఎంతో వైవిధ్యమైనది" అన్నారు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. మంగళవారం దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 70వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో విజేతలకు పురస్కారాలు అందించారు ముర్ము. ఇందులో భాగంగా భారతీయ చలన చిత్రపరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మక 'దాదాసాహెబ్ ఫాల్కే' అవార్డుతో నటుడు మిథున్ చక్రవర్తిని సత్కరించారు రాష్ట్రపతి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ఈ రోజు దాదాపు 85మంది పురస్కారాల్ని అందుకున్నారు. అందులో మహిళలు కేవలం 15 మంది మాత్రమే ఉన్నారు. చిత్రపరిశ్రమలో మహిళల్ని ప్రోత్సహించేలా భవిష్యత్తులో మరిన్ని చిత్రాలు తీయడానికి దర్శకనిర్మాతలు ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను. సమాజాన్ని మార్చడంలో సోషల్ మీడియాతో పాటు సినిమా కూడా కీలకమైన పాత్ర పోషిస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్, సహాయ మంత్రి డా.ఎల్.మురుగన్‌తో పాటు అవార్డుల జ్యూరీ బృందం పాల్గొంది.

● ఈ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో 'కాంతార' చిత్రంతో అందరి దృష్టిని ఆకర్షించిన కన్నడ కథానాయకుడు రిషబ్‌శెట్టి ఉత్తమ నటుడిగా పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ నటిగా నిత్యామేనన్ (తిరుచిత్రాంబళం), మానసి పరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్) అవార్డుల్ని సొంతం చేసుకున్నారు. ఉత్తమ చిత్రంగా 'ఆట్టమ్' (మలయాళం), ఉత్తమ దర్శకుడిగా సూరజ్ బర్జాత్యా (ఉంచాయి) పురస్కారాల్ని గెలుచుకున్నారు. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా నిలిచిన 'కార్తికేయ 2'కు గానూ దర్శకుడు చందూ మొండేటి, నిర్మాత అభిషేక్ అగర్వాల్ పురస్కారాల్ని అందుకున్నారు.

డబ్బులేదని ఆశయాలు వదలొద్దు

దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని స్వీకరించాక మిథున్ చక్రవర్తి స్పందిస్తూ.. "ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును తీసుకుంటుండటం నాకు గర్వంగా ఉంది. నా జీవితంలో ఏదీ అంత సులువుగా రాలేదు. ఎంతో కష్టపడ్డాను. నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు కారణం మీ ఆశీస్సులే అని నమ్ముతాను. మనదేశంలో ప్రతిభావంతులు చాలా మంది ఉన్నారు. నేను వారికి చెప్పాలనుకునేది ఒక్కటే. మీ దగ్గర లేనిది డబ్బు మాత్రమే.. అందుకోసం మీ ఆశయాలను ఎప్పుడూ వదులుకోకండి. కలలు కనండి వాటిని నెరవేర్చుకోవడం కోసం శ్రమించండి" అని చెప్పారు.

తెలుగు ప్రేక్షకుల్ని మించినోళ్లు లేరు: అలియా

"కొన్ని సినిమాల ట్రైలర్లు, ప్రచార చిత్రాలు చూస్తుంటే అవి మనల్ని 'రా.. చూడు' అని పిలుస్తున్నట్లు ఉంటుంది. ఈ 'జిగ్రా' ట్రైలర్ చూశాక నాకదే అనుభూతి కలిగింది" అన్నారు దర్శకుడు త్రివిక్రమ్. అలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో వాసన్ బాలా తెరకెక్కించిన చిత్రమే 'జిగ్రా'. ధర్మ ప్రొడక్షన్స్, వయాకామ్ 18 స్టూడియోస్, ఎటర్నల్ షైన్ ప్రొడక్షన్స్ సంస్థలు నిర్మించాయి. ఈ సినిమాని ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా రానా దగ్గుబాటి ఈ నెల 11న తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో విడుదల ముందస్తు వేడుకను నిర్వహించారు. దర్శకుడు త్రివిక్రమ్, నటి సమంత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలియా భట్ మాట్లాడుతూ.. "ఆర్ఆర్ఆర్' ద్వారా నాకు తెలుగు భాషతో ఒక ప్రత్యేకమైన అనుబంధం ఏర్పడింది. మంచి సినిమాల్ని ఆదరించడంలో తెలుగు ప్రేక్షకుల్ని మించిన వారు లేరు. కచ్చితంగా 'జిగ్రా' అందరికీ నచ్చుతుంది" అంది. ఈ కార్యక్రమంలో రానా, వాసన్ బాలా, వేదాంగ్, రాహుల్ రవీంద్రన్ తదితరులు పాల్గొన్నారు.


ఆఖరి దశలో ఓదెల 2

మరిన్ని విశేషాలు https://epaper.eenadu.netలో

అన్నదానం.. మహోన్నతం!



- న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి

మహాక్రతువుకు రూ.101.44 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లు

దసరాల్లో నిత్యం 20 వేల మందికి..

'అన్నం పరబ్రహ్మ స్వరూపం'


జగన్మాత దీవెనతో..

అని భారతీయ సనాతన ధర్మం బోధిస్తుంది. అన్ని దానాల్లో సంతృప్తి కలిగించే ఏకైక దానంగా భావిస్తారు. ఇంద్రకీలాద్రి శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం అన్నదానం ట్రస్టు పేరుతో 1991 జనవరి 1న రూ.15 లక్షల నిధులతో అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ ట్రస్టులో 58 మంది సభ్యులు ఉన్నారు. 2024 జూన్ 1 నాటికి 1,60,403 మంది దాతలు ఇందులో చేరారు. దాతలు ఇచ్చిన వాటిని 60 ఫిక్స్‌డ్ డిపాజిట్లలో రూ.101,44,97,365 ఉంది. వీటిపై సంవత్సరానికి రూ.7,26,52,247 వడ్డీ వస్తుంది. ఇది కాక నిత్యం దాతలు ఇచ్చే విరాళాల ద్వారా రూ.15,92,735 సరాసరి వస్తోంది. అన్నప్రసాదంతోపాటు దసరాల్లో భక్తులకు ఉదయం, సాయంత్రం 30 వేల మంది భక్తులకు అల్పాహార పంపిణీకి కూడా ఏర్పాట్లు చేశారు. దద్దోజనం, కట్టె పొంగలి ప్రసాదాలను భక్తులకు వితరణ చేస్తున్నారు.

విరాళాలపై వచ్చిన వడ్డీతో ..

దాతలు ఇచ్చిన విరాళాలపై వచ్చే వడ్డీతో మాత్రమే భక్తులకు ఉచిత అన్నప్రసాదంగా దేవస్థానం పంపిణీ చేస్తోంది. సాధారణ రోజుల్లో 4 వేల మందికి, శుక్ర, ఆదివారాల్లో 5 వేల మందికి అన్నప్రసాదం పంపిణీ చేస్తారు. దసరా ఉత్సవాల పది రోజులు, భవానీ దీక్షల ఐదురోజులు కలిపి 3 లక్షల మందికి అన్నప్రసాదాన్ని దేవస్థానం అందజేస్తోంది.


అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులు

అత్యంత రుచికరం...





భక్తులు కడుపు నిండేలా ఆహారం పెట్టేందుకు దేవస్థానం అధికారులు మెనూ నిర్ణయించారు. ప్రతి రోజు పులిహోర ప్రసాదం, అన్నం, పప్పు, కూర, పచ్చడి, సాంబారు, మజ్జిగతో అన్నప్రసాదం పంపిణీ చేస్తారు. సుమారుగా ప్రతి భక్తుని కోసం రూ.51 చొప్పున ఖర్చు చేస్తున్నారు.

రూ.30 కోట్లతో నూతన భవనం...

శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం రూ.30 కోట్లతో నూతన అన్నదాన భవన నిర్మాణం చేపడుతోంది. బేస్‌మెంట్ పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం అదేస్థలంలో పిల్లర్ల నడుమ వ్యయప్రయాసలకు ఓర్చి భక్తులకు అన్నప్రసాద పంపిణీకి తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. పది రోజుల కిందట వరకు అడుగు తీసి వేయలేని పరిస్థితి నుంచి భక్తులు క్యూలైన్లో వెళ్లి అన్నదానం స్వీకరించే వీలుగా ఏర్పాట్లు చేశారు.

మరిన్ని షామియానాలు వేస్తాం

- దేవస్థానం డీఈ రవీంద్ర

అన్నదాన భవనం నిర్మాణంలో ఉన్నందున పిల్లర్లు అడ్డుగా వచ్చిన చోట షామియానా వేయలేదు. ఆప్రాంతానికి తగినట్లు చిన్న షామియానా వేసేందుకు చర్యలు తీసుకుంటాం. మూలా నక్షత్రం నుంచి భక్తులు లక్షలాదిగా తరలి వస్తారు. అందుకు తగినట్లు క్యూలైన్లలో ఏర్పాట్లు చేస్తాం.

అత్యంత ఇష్టంగా స్వీకరిస్తాం



దుర్గగుడి అన్నప్రసాదాన్ని అత్యంత ఇష్టంగా స్వీకరిస్తాం. దేవస్థానం భక్తుల కోసం స్వీటు, పులిహోర, సాంబారు, కూర, చట్నీ, పప్పు ఏర్పాటు చేయడంతో ఇంటి భోజనం కంటే మిన్నగా ఉంది. భక్తులకు సరిపోయేలా కూర, పప్పు రెండోసారి కూడా వేస్తే బాగుంటుంది.

– సుచరిత, సనీత, యశస్విన్ (సత్యనారాయణపురం)

చాలా బాగుంది..



దేవస్థానం అన్నప్రసాదం చాలా బాగుంది. అయితే అన్నదాన భవనం నిర్మాణంలో ఉన్నందున కొంత మేర మాత్రమే షామియానాలు వేశారు. ఎండలో ఎక్కువ సేపు వేచి ఉండే వారికి ఇబ్బంది ఎదురవుతోంది. ఈవిషయాన్ని అధికారుల దృష్టికి తీసుకురావాలి.

– అవులయ్య, గురవమ్మ (చెన్నంపల్లి, ప్రకాశం జిల్లా)

అమ్మ అనుగ్రహంతో



అమ్మవారి దర్శనానికి వచ్చినప్పుడల్లా అన్నప్రసాదం స్వీకరిస్తాం. ఇంట్లో భోజనం కంటే రుచిగా, శుచిగా ఉంటుంది. అమ్మవారి అనుగ్రహం ఉన్నంత వరకు భక్తుల అన్నప్రసాద పంపిణీకి లోటు ఉండదు. దసరా ఉత్సవాల్లో సైతం అదే నాణ్యతతో భక్తులకు అందజేస్తున్నారు.

- నాగలక్ష్మి, దుర్గ (కృష్ణలంక)

వీఐపీలు దర్శన వేళలు పాటించాలి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: వీఐపీలు దర్శన వేళలు పాటించి సామాన్య భక్తులకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు అన్నారు. దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై మహాలక్ష్మి అలంకారంలో కొలువుదీరిన దుర్గమ్మను డీజీపీ ద్వారకా తిరుమలరావు కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూలా నక్షత్రం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని సామాన్య భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు సిబ్బంది సమయోచితంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీ రాజశేఖర్‌బాబు పాల్గొన్నారు.


డీజీపీ ద్వారకా తిరుమలరావు దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో రామారావు, పక్కన సీపీ రాజశేఖర్‌బాబు

బెంగళూరు పుష్పాలతో అంతరాలయం ధగధగ

రోజూ సుమారు రూ. 1.50 లక్షల ఖర్చు



వివిధ రకాల పూలతో తీర్చిదిద్దిన అంతరాలయం

కేదారేశ్వరపేట, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాల్లో ప్రతి రోజూ అంతరాలయంలో నిర్వహిస్తున్న పుష్పాలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. బెంగళూరు, మహారాష్ట్ర, కర్ణాటక, ఊటీ తదితర ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన ప్రత్యేక పుష్పాలతో ఆలయ సన్నిధిని అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. సుమారు 50 మందికి పైగా కార్మికులు ప్రతి రోజూ రాత్రి 11.30 నుంచి ప్రారంభించి తెల్లవారుజాము 2.30 వరకు అలంకరణ చేస్తున్నారు. పింక్ గ్లాడ్, పర్పుల్ గ్లాడ్, నైట్ గ్లాడ్, పింక్‌సోలో బాల్స్, నైట్‌గ్లేడర్, బ్లూడైస్, నైట్ డైస్ తదితర ప్రత్యేకమైన పుష్పాలు ఆలయంలో కనువిందు చేస్తున్నాయి. పుష్పాలంకరణకు ప్రతి రోజూ సుమారు రూ.1.50 లక్షలు ఖర్చు చేస్తున్నారు. మూలా నక్షత్రంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సారి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనుండడంతో బుధవారం రోజు ప్రత్యేక అలంకరణతో ఆలయాన్ని మరింత అందంగా తీర్చిదిద్దనున్నట్లు అంతరాలయ పుష్పాలంకరణ ఇన్‌ఛార్జి కొండాయిగుంట బలరామ్ తెలిపారు.

కాణిపాకం గణపయ్య తరఫున సారె సమర్పణ


సారె తీసుకొస్తున్న కాణిపాకం ఆలయ ఈవో గురుప్రసాద్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, సీపీ రాజశేఖర్‌బాబు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాలను పురస్కరించుకొని జగన్మాత దుర్గమ్మకు కాణిపాకం వినాయక దేవస్థానం తరపున పట్టువస్త్రాలు, సారెను మంగళవారం సమర్పించారు. ఈవో గురుప్రసాద్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు మేళతాళాల నడుమ సారెను ఈవో రామారావు, వైదిక కమిటీ సభ్యులకు అందజేశారు. తొలుత వారికి దుర్గగుడి ఏసీ సాంబశివరావు, డిప్యూటీ ఈవో రత్నంరాజు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.

సత్యదేవుని సన్నిధి నుంచి...

చిట్టినగర్, న్యూస్‌టుడే: మహాలక్ష్మిగా కొలువుదీరిన విజయవాడ దుర్గమ్మకు మంగళవారం అన్నవరం దేవస్థానం తరపున అధికార బృందం పట్టు వస్త్రాలు, సారె సమర్పించారు. ఆలయ ఈవో రామచంద్రమోహన్, ఛైర్మన్ ఐవీ రోహిత్, ఏఈవో కొండలరావు, సిబ్బంది పసుపు, కుంకుమ, పండ్లు, పట్టు వస్త్రాలు తీసుకురాగా దుర్గ గుడి ఆలయ ఈవో, వేద పండితులు మేళతాళాలతో వారికి స్వాగతం పలికారు.


అమ్మవారికి సారె తెస్తున్న అన్నవరం దేవస్థానం ఈవో రామచంద్రమోహన్, ఛైర్మన్ రోహిత్, అధికారులు